


# నవభూమి

## జిల్లా అనుబంధం

22 జూన్ ,2025 ఆదివారం పేజీలు:10

www.epaper.navabhoomi.in


### మరో వినూత్న పవర్ ప్లాంట్ నిర్మాణానికి

# సింగరేణి శ్రీకారం

**500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి తొలి అడుగు: సింగరేణి సీఎండీ బలరామ్**





**కొత్తగూడెం జూన్ 21 నవభూమి ప్రతినిధి:** వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా ఇప్పటికే థర్మల్ విద్యుత్,సోలార్ విద్యుత్ ప్లాంట్లను నెలకొల్పిన సింగరేణి సంస్థ మరో వినూత్న విద్యుత్ ఉత్పాదన ప్లాంట్ ఏర్పాటుకు రంగంలోకి దిగింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశం మేరకు రామగుండం-1 ఏరియాలో మూతబడిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని వాటర్ సంపు ఆధారంగా పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.దీనికి సంబంధించిన ప్రాథమిక అధ్యయనాలు పూర్తిచేసిన కంపెనీ సంపూర్ణ ప్రాజెక్టు రిపోర్ట్ రూపొందించడానికి వ్యాప్కోస్ లిమిటెడ్ అనే ప్రభుత్వ రంగ సంస్థకు బాధ్యతలను అప్పగిస్తూ లెటర్ ఆఫ్ అవార్డును అందజేసినట్లు సీఎండీ ఎన్. బలరామ్ తెలియజేశారు. ఈ తరహా ప్రాజెక్టు ఇప్పటి వరకు రాష్ట్రంలో ఎవరూ చేపట్టలేదని సింగరేణి సంస్థ దీనిని ప్రయోగా త్మకంగా చేపట్టడమే కాక విజయవంతంగా నిర్వహిస్తుందన్న నమ్మకం తమకుందన్నారు. ప్లాంటును ఏర్పాటు చేయనున్న మేడిపల్లి ఓపెన్ కాస్ట్ సంపు ను, నిర్మాణ ప్రాంతాన్ని ఇప్పటికే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్వయంగా సందర్శించారని, ఈ వినూత్న ప్రాజెక్టును చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ప్రాజెక్టు వివరాలు ఈ విధంగా ఉన్నాయి.. సింగరేణి సంస్థ అప్పగించిన బాధ్యతల ప్రకారం వ్యాప్ కో స్ లిమిటెడ్ సంస్థ మేడిపల్లి ఓపెన్ కాస్ట్ సంపు ఆధారంగా 500 మెగావాట్ల పంపుడు స్టోరేజ్ ప్రాజెక్టు నిర్మించడానికి సంబంధించిన పూర్తి అధ్యయనం జరుపు తుంది., జియోలాజికల్, జియోటెక్నికల్, హైడ్రాలజీ అధ్యయనాలతో పాటు సివిల్ డిజైన్లు, ఉత్పత్తి సామర్థ్య అంశాలు మెకానికల్ ,ఎలక్ట్రికల్ డిజైన్లు, పర్యావరణ సంబంధ అంశాలు, రక్షణ చర్యలు వంటి విషయాలపై సమగ్ర అధ్యయనాన్ని జరిపి డిపిఆర్ ను రూపొందించాల్సి ఉంటుంది. ప్లాంట్ నిర్మాణానికి పట్టే సమయం, నిర్మాణపు ఖర్చు, ప్లాంట్ పూర్తయిన తర్వాత ఇక్కడ ఉత్పత్తి అయ్యే విద్యుత్తు అమ్మకాలకు గల అవకాశాలు తదితర అనేక విషయాలను డిపిఆర్ లో పొందుపరచనున్నారు. పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు ప్రత్యేకతలు ఈ పంపుడు స్టోరేజ్ ప్లాంట్ ఒక రకంగా చెప్పాలంటే జల విద్యుత్తు ప్రాజెక్టు తరహాలో పనిచేస్తుంది. జల విద్యుత్తు కేంద్రాలలోనీటి ప్రవాహ ఉధృతికి టర్బైన్లు తిరగటం వల్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. అయితే అక్కడ సహజ సిద్ధమైన జలపాతాల నీటిని ఇందుకోసం వినియోగిస్తారు. కాగా పంపుడు స్టోరేజీ ప్లాంట్లు ఎత్తయిన ప్రదేశానికి తోడిన నీటిని కిందికి వదలడం ద్వారా టర్బైన్లను తిప్పి విద్యుత్ ఉత్పత్తి చేయడం జరుగుతుంది.

ప్రస్తుతం మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గనిలో సుమారు 157 మీటర్ల లోతున భారీ నీటి సంపు ఏర్పడి ఏడాది పొడుగునా భారీ పరిమాణంలో నీరు నిలవ ఉంటుంది. ఈ నీటిని ఉపరితలంపై నిర్మించనున్న దాదాపు ఇదే పరిమాణం గల మరో భారీ నీటి రిజర్వాయర్ లోనికి పగటిపూట సోలార్ విద్యుత్ ద్వారా పంపింగ్ జరుపుతారు. ఈ విధంగా పగటిపూట నింపిన నీటిని భారీ పైపుల గుండా రాత్రివేళ కిందికి పంపిస్తూ ఆ జల శక్తితో, మధ్యలో ఏర్పాటు చేసిన టర్బైన్లను తిప్పడం వలన విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది. కింద ఉన్న నీటిని పైకి పంపిణీ చేసి, అలా అక్కడ నిలువ చేసిన నీటిని కిందికి పంపి విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నారు కనుక దీనినీ పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు అని పిలుస్తున్నారు. మూతబడిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని లో గల భారీ నీటి సంపు, ఉపరితలంలో రిజర్వాయర్ నిర్మించడానికి ఖాళీ ప్రదేశ లభ్యతలు ఇక్కడ ఉండటం వల్ల సింగరేణి మొత్తంలో ఈ ప్రాజెక్టును ఇక్కడే ఏర్పాటు చేయాలని ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఉపరితలంపై నీటి నిల్వ కోసం సుమారు 2,350 మీటర్ల పొడవు తో 23 మీటర్ల లోతు గల రిజర్వాయర్ డ్యాము ను నిర్మించనున్నారు. ఈ రిజర్వాయర్ లో 9.64 మిలియన్ క్యూబిక్ మీటర్ల పరిమాణం గల నీటిని నిలువ చేసి దీనిలో నుండి పంపింగ్ కోసం 8 మిలియన్ క్యూబిక్ మీటర్ల నీటిని వినియోగిస్తారు. ప్రాజెక్టు వ్యయం సుమారు 3000 కోట్ల రూపాయల వరకు ఉండొచ్చని అంచనా. అయినప్పటికీ 40 ఏళ్ల పాటు 500 మెగావాట్ల సామర్థ్యం గల ఈ పంప్డ్ స్టోరేజీ ప్లాంటు సింగరేణికి గట్టి ఆర్థిక పరిపుష్టిని కలిగిస్తుంది. వ్యాప్కోస్ లిమిటెడ్ సంస్థ డిపిఆర్ సిద్ధం చేయగానే నిర్మాణానికి సంబంధించిన టెండర్లు పిలిచే అవకాశం ఉంది. హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన కార్యక్రమంలో చైర్మన్,ఎండీ ఎన్. బలరామ్ తో పాటు డైరెక్టర్ ఈ అండ్ ఎం డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్ వి. సూర్యనారాయణ,డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కే.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్డిఎం సుభాని, జనరల్ మేనేజర్ సిపిపి ఏ. మనోహర్, జనరల్ మేనేజర్ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఎం. సుబ్బారావు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ యోగాను అలవాటుగా మార్చుకోవాలి

## ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం జూన్ 21 నవభూమి ప్రతినిధి:** యోగా ద్వారా పని ఒత్తిడి నుండి ఉపశమనం కలగడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, ఆనందమయమైన జీవితానికి ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో అలవాటుగా చేసుకోవాలని ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ ఆద్వర్యంలో పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్ యోగా తరగతులకు ఎస్పీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉంటూ ఆనందమైన జీవితానికి యోగా ఉపయోగపడుతుందని,వేల సంవత్సరాల నుండి యోగా భారత దేశ సంస్కృతిలో బాగంగా ఉండడం మనకు దక్కిన గొప్ప గౌరవం అని,ప్రపంచ దేశాలు యోగా ప్రాముఖ్యతను తెలుసుకొని ప్రత్యేక గుర్తింపును ఇచ్చాయని అన్నారు. అనంతరం జూన్ 26 మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని, రాష్ట్ర వ్యాప్తంగా వారం రోజుల పాటు నిర్వహించనున్న వారోత్సవాలను విజయవంతం చేయాలని, ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని, యువత చెడు మార్గంలో మరలకుండా చైతన్యం చెయ్యాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్, డిఎస్పీ రెహమాన్, డీసిఆర్బి డిఎస్పీ మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, సబ్ డివిజన్ పోలీస్ లు తదితరులు పాల్గొన్నారు.

### పినపాక నియోజకవర్గంలో

# ఏం జరుగుతోంది?

## తహసీల్దార్ కార్యాలయాల్లో వరుసగా ఆరోపణలు





**కొత్తగూడెం జూన్ 21 నవభూమి ప్రతినిధి:**పినపాక నియోజకవర్గం లోని రెండూవేర్వేరు మండలాల్లో చోటు చేసుకున్న సంఘటనలు సంచలనం సృష్టించాయి. బూర్గంపాడు తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ కార్డు అప్ లోడ్ చేసేందుకు గాను లబ్ధిదారుడితో రూ. నాలుగు వేలకు బేరం అది. రెండున్నర వేలు తీసుకుంటూ ఉండగా ఏసీబీ డి ఎస్పీ వై.రమేష్ ఆధ్వర్యంలో ఏసీబీ టీమ్ ఆపరేటర్ నవ్వక్రాంత్ ను రెడ్ హ్యాండెడ్ పట్టుకున్నారు. ఇదే నియోజకవర్గంలోని మరో మండలం అశ్వాపురం తహసీల్దార్ కార్యాలయంలో చోటు చేసుకున్న సంఘటన మరింత సంచలనంగా మారింది. అశ్వాపురం తహసీల్దార్ తన ఛాంబర్ లో రైతు నుండి ఐదు వేలు తీసుకున్న వీడియో వైరల్. మల్లెలమడుగు గ్రామానికి చెందిన ఒక రైతు పాస్ బక్ లో పేరు మార్పు కోసం తహసీల్దార్ లంచం డిమాండ్ చేసినట్లు, రైతు వద్ద ఐదువేలు తీసుకుంటూ, ఇంతేనా అంటు రైతుతో సంభాషించిన సామాజిక మధ్యమాల్లో చక్కర్లు కొట్టి సంచలనంగా మారింది. ఇంకో వెయ్యి ఇవ్వు అని తహసీల్దార్ అడగటం, సరే ఇస్తాను సార్ అని రైతు చెప్పి తహసీల్దార్ కార్యాలయం నుండి రైతు వెళ్లడం, అంతా రికార్డు అయింది. ఇదిలా ఉండగా గతంలో మణుగూరులో ఒక భూమి వ్యవహారంలో అక్కడి సీఐ ఏసీబీ కి పట్టుబడ్డారు. అనంతరం అక్కడి తహసీల్దార్ ను కలెక్టర్ బదిలీచేయడం కొసమెరుపు. ఇలా ఈ మూడు సంఘటనలు కొంచెం వ్యవధిలో పినపాక నియోజకవర్గంలో చోటు చేసుకున్నాయి.

# అశ్వాపురం తహసీల్దార్‌పై

# బదిలీ వేటు

**కొత్తగూడెం జూన్ 21 నవభూమి ప్రతినిధి:** అశ్వాపురం తహసీల్దార్ రాజారావు పై జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్ శనివారం బదిలీ వేటు వేశారు. రైతు వద్ద తహసీల్దార్ డబ్బులు తీసుకున్నట్టు వచ్చిన వీడియోతో అయనపై వేటు పడింది. ఆయన స్థానంలో కలెక్టరేట్ లో ఈ సెక్షన్ సూపరింటెండెంట్ గా పని చేస్తున్న అశ్వాపురం నాయబ్ తహసీల్దార్ రషీద్ ను డెప్యూటేషన్ పై అశ్వాపురం తహసీల్దార్ గా పూర్తీ అదనపు బాధ్యతలతో నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. కలెక్టరేట్ సూపరింటెండెంట్ స్వర్ణ కు ఈ సెక్షన్ సూపరింటెండెంట్ బాధ్యతలు అప్పగించాలని ఆదేశించారు

## తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె గుండాల పీహెచ్సి డాక్టరుకి వినతి పత్రాన్ని సమర్పించిన సిఐటియు ఆశా వర్కర్లు

గుండాల జూన్ 21 నవభూమి: తెలంగాణ రాష్ట్రంలో కరోనా కాలం లో తమ ప్రాణాలకు సైతం తెగించి కరోనా వారియర్ లు పని చేసిన ఆశా వర్కర్లు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి సిఐటీయు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు కలసి ముందుగా పూలమాలలు సత్కరించారు. అనంతరం తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని 29 చట్టాలను పునరుద్ధరించాలని ఆశా వర్కర్లను కార్మిక చట్టాల పరిధిలోకి తేవాలని ఆశ వర్కర్లకు స్థిర వేతనం 26000 ఇవ్వాలని సామాజిక భద్రత కల్పించాలని ఆశ వర్కర్లను మూడో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి సమర్పించారు. అనంతరం జూలై 29న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కు సంబంధించిన నోటీసుని పిహెచ్సి డాక్టర్ గారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు వజ్జ సుశీల, గుండాల మండల సీహెచ్సి నాయకురాళ్ళు ఆదిలక్ష్మి, రమాదేవి, ఈశ్వరి, విజయలక్ష్మి, వినోద, తోలం లక్ష్మి, వీరభద్రమ్మ, ఏ రాధ, సోమక్క, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీఎం సెంట్రల్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు






ఖమ్మం, నవభూమి జూన్ 21: ఖమ్మం శ్రీనివాసనగర్ లోనీ ఎస్ వి ఎం సెంట్రల్ పబ్లిక్ స్కూల్ లో శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి ఎల్ ఏ డి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కిషోర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ ప్రతి మనిషి జీవితంలో నిత్యం చేయాలని, ఆసనాల వలన ఎంతో ప్రయోజనం ఉన్నదని, మనసు ఎంతో ప్రశాంతంగా వుంటుందని, దీని వలన ఆరోగ్యం మెరుగు పడుతుందని, విద్యార్థులు ప్రతి రోజు యోగ చేయాలని సూచించారు. పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ మానసిక, శారీరక, దృష్టి సామర్థ్యమును పెంచి గొప్ప వ్యక్తిత్వాన్ని నిర్మించడానికి యోగాని మించిన సాధన మరొకటి లేదని, మానసిక ప్రశాంతతకు యోగాభ్యాసం అవసరం అని తెలిపారు. డైరెక్టర్ ఉమా మాట్లాడుతూ అష్టాంగ యోగా మార్గాలను పాటించే విధానాన్ని, సూర్య నమస్కారాల ఉపయోగాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దైనందిక జీవితంలో యోగాను అలవర్చుకోవాలి: ఎమ్మెల్యే వివేక్

కుత్బుల్లాపూర్ - జూన్ 21:(నవభూమి ప్రతినిధి)షాపూర్ నగర్ లో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు.ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఈరోజు 129 - సూరారం డివిజన్ షాపూర్ నగర్ ప్రధాన రహదారిలోని ఎంజాయ్ గార్డెన్స్ నందు శివశక్తి యోగా కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

# అంజనాపురంలో సేవాలాల్ సేన కరపత్రాలు ఆవిష్కరణ



బూర్గంపాడు జూన్ 21 నవభూమి: బూర్గంపాడు మండలంలోని అంజనాపురం తండాలో సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభలు ఈనెల 26వ తారీఖ నా నిర్వహించుటకు సేవాలాల్ సేన గ్రామ కమిటీ అధ్యక్షు రాలు బోడ. రాధ ఆధ్వర్యంలో సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభ కరపత్రాలు ఆవిష్కరించి రాధా మాట్లాడుతూ సేవలాల్ సేన రాష్ట్ర మహాసభలు కవులు, కళాకారులు మేధావులు, ఉద్యోగ సంఘాలు విద్యార్థులు, మహాసభ విజయవంతం చేయవలసిందిగా సేవాలాల్ సేన తరపున అందరికీ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు డిమాండ్స్ చేస్తూ పలు అంశాలను ప్రభుత్వం ముందు ఉంచారు. కాంగ్రెస్ ప్రభుత్వం బంజారాలకు మంత్రి పదవి ఇవ్వాలి. నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పించాలి.తిరుమల తిరుపతిలోని అతిరం బావాజీ మట్టం మహంతిగా బంజారా సాధు నియమించాలి. గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ పెంచాలని కాంగ్రెస్ హామీని నిలబెట్టుకోవాలి. ప్రస్తుతం జీవో నెంబర్ 33 ద్వారా అమలవుతున్న 10% కాపాడాలి. జీవో నెంబర్ 3 స్థానంలో వేరొక జీవో ద్వారా 100% ఉద్యోగులు ఏజెన్సీ గిరిజనులకు అమలు చేయాలి.ఎస్సీ, ఎస్టి ప్రమోషన్ లో ఆడ క్యూ సినీతొలగించాలి. ప్రత్యేక ఎస్టి కమిషన్ నియమించాలి. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజు జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలి. ప్రైవేట్ రంగాలలో ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్ కల్పించాలి. ఎస్టీ పెండింగ్ సబ్సిడీ నిధులు తక్షణమే విడుదల చేయాలి. ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి బానోత్ రత్నకుమార్, గ్రామ అధ్యక్షురాలు కార్యదర్శిలు గ్రామం మండల అధికార ప్రతినిధులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారుల దాడులు, దౌర్జన్యాలు ఆపాలి

### ఇరవెండి ఆదివాసీలపై ఫారెస్ట్ అధికారుల దాడిని ఖండించండి తెలంగాణ రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి డి పున్నంచంద్






బూర్గంపాడు జూన్ 21 నవభూమి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆదివాసి పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారుల దాడులు దౌర్జన్యాలు పెరిగిపోయాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి వీటిని అరికట్టాలని, పోడు భూములు బలవంతంగా స్వాధీనం చేసుకోవడాన్ని ఆపాలని తెలంగాణ రైతు కూలీ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి డి పున్న%శీ%చంద్, జిల్లా నాయకులు కుంజా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం బూర్గంపాడు లో తెలంగాణ రైతు కూలీ సంఘం కార్యకర్తల అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం ఇరవేండి ఆదివాసీలపై ఫారెస్ట్ అధికారుల దాడులను తెలంగాణ రైతుకూలీ సంఘం తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఆదివాసీల సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలిస్తామని నమ్మించి, కొన్ని భూములకు పట్టాలిచ్చి, మరికొన్నిటికి ఇవ్వకుండా మరోపక్క ఫారెస్ట్ అధికారులను అడ్డం పెట్టుకొని, టార్గెట్లు పెట్టి ఆదివాసీల భూములను బలవంతంగా లాక్కొని, ఏజెన్సీ ఆదివాసి ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకొని ఓటమిపాలయ్యిందని గుర్తు చేశారు. గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆదివాసీల సాగులో ఉన్న చివరి ఎకరా వరకు పోడు భూములకు పట్టాలిస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారని, ప్రభుత్వం నుండి ఇంకా ఎలాంటి స్పష్టత రాకముందే ఫారెస్ట్ అధికారుల అత్యుత్సాహం ఏజెన్సీలో ఉద్రిక్త పరిస్థితులకు దారితీస్తున్నాయని, వెంటనే ఫారెస్ట్ అధికారులు అదుపు చేసి ఈ సమస్యను పూర్తిస్థాయి పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అనేక మారుమూల ఆదివాసీ గ్రామాల ప్రజలు కేవలం ఓటర్లుగానే మిగిలిపోతున్నారు తప్ప అక్కడ ఎలాంటి అభివృద్ధి జరగటం లేదని అన్నారు. గతంలో సర్వే చేసిన పోడు భూములను పట్టాలు ఇవ్వకుండా ఏ కారణాలతోవాటిని పెండింగ్ లో ఎందుకు పెట్టారో ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ఈ ఇటీవల ఫారెస్ట్ అధికారుల దాడులు, పెరగడమే కాకుండా తిరిగి ప్రజలపై తప్పుడు కేసులు బనాయించుటకు ప్రజలే తమపై దాడి చేసినట్లు కేసులు నమోదు చేస్తూ సరికొత్త పద్ధతులు అవలంబిస్తున్నారని, ఇలాంటి తప్పుడు పద్ధతులు ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచుటకు దోహదం చేస్తాయని, వెంటనే కాంగ్రెస్ పార్టీ పెద్దలు, ప్రజాప్రతినిధులు స్పందించి వీటిని అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి ఘటనలను ప్రజలు ప్రజాస్వామిక వాదులు, మానవతావాదులు అందరూ ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీసంఘటన) జిల్లా కార్యదర్శి తోలేం మమత, జిల్లా అధ్యక్షురాలు కుంజ సోమక్క, సహాయ కార్యదర్శి సోంది గోపమ్మ, తెలంగాణ రైతు కూలి సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కారం నరసింహారావు, జిల్లా నాయకులు సోడె రామకృష్ణ, పూజిత, శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యానికి ఖర్చు లేని మందు యోగ





ఏనుకూరు, నవభూమి, జూన్ 21: ప్రతిరోజు వ్యాయామం తో పాటు యోగా చేసి ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఉషోదయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు విద్యార్థులకు సూచించారు. ఆ పాఠశాలలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు బాబురావు పాఠశాలకు వచ్చి విద్యార్థులకు యోగా దినోత్సవ ప్రాధాన్యతను వివరించి యోగాసనాలు చేసి చూపించారు. హిమబిందు అనే నాలుగు తరగతి విద్యార్థిని యోగాసనాలు చేసి విద్యార్థులను, ఉపాధ్యాయులను అబ్బురపరిచింది. అనంతరం ఆయన మాట్లాడుతూ యోగా అనేది సంపూర్ణ ఆరోగ్యానికి ఖర్చులేని మందని తెలిపారు. వేగంగా మారుతున్న కాలంలో ఉద్యోగస్తులు, ప్రజలు, యువకులు ఎన్నో ఒత్తిళ్ళకి గురై శారీరకంగా మానసికంగా కుంగిపోతున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో యోగా ఒక శక్తివంతమైన ఆయుధమని ప్రతి ఒక్కరూ ఉదయాన్నే యోగాకి సమయాన్ని కేటాయించి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని సూచించారు. యోగా అనేది వయసుకి అడ్డంకి కాదని చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ యోగ చేయాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు విద్యార్థి దశ నుండే చదువు, ఆటపాటలతో పాటు యోగాను దినచర్యగా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, ఏవో నరసింహారావు, శారద, దుర్గా,తేజ, ఐశ్వర్య, ఎస్తేరు ప్రియ, పుష్పలత మాలతి,దమయంతి ,శ్రావణి,శశి, మణి, రాము తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం యోగ చేయండి ఆరోగ్యంగా ఉండండి: డాక్టర్ రామచంద్రరావు





**ఖమ్మం, నవభూమి జూన్ 21:** నిత్యం యోగ చేయడం ద్వారా ఆరోగ్యంతో పాటు ఆనందమైన జీవితం లభిస్తుందని, ఆనందమైన జీవితానికి యోగ ఎంతో అవసరమని పకృతి వైద్యులు డాక్టర్ కే వై రామచంద్ర రావు అన్నారు. శనివారం ఖమ్మం ఫంక్షన్ హాల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యం కాపాడుకోవాలని గత 20 సంవత్సరాలుగా సిద్ధార్థ యోగ విద్యాలయం ద్వారా నాలుగు రాష్ట్రాల్లో యోగా సెంటర్ల ద్వారా ప్రజలకు మంచి చేసే అవకాశం లభించడం గర్వంగా ఉందని డాక్టర్ రామచంద్రరావు అన్నారు. మరో ముఖ్య అతిథిగా టి యు డబ్ల్యు జే (ఐ జే యు) రాష్ట్ర కార్యదర్శి రామ్ నారాయణ మాట్లాడుతూ నిత్యం యోగా చేయడం ద్వారా ఎటువంటి అనారోగ్యం దరిచేరదన్నారు. యోగాతో మానవునికి మానసిక శారీరకంగా దృఢత్వం కలుగుతుందన్నారు. త్వరలో జర్నలిస్టులందరికి యోగ క్లాసులు నిర్వహిస్తామని డాక్టర్ రామచంద్ర ఆధ్వర్యంలో జరుగుతున్నయోగ కార్యక్రమం అద్భుతంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ యోగ విద్యాలయం మాస్టారు కోదండరాం, కార్యక్రమం నిర్వాహకులు కృష్ణమూర్తి, వేణు, అప్పారావు, వెంకన్న, సుమారు వందమంది యోగ సభ్యులు పాల్గొన్నారు.

## పోడు వ్యవసాయం ఆదివాసీల హక్కు

### పోడు ఉపాధి నుంచి ఆదివాసీలను దూరం చేయొద్దు

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా





**కొత్తగూడెం జూన్ 21 నవభూమి ప్రతినిధి:** అడవులనే నమ్ముకొని పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న వలస ఆదివాసీల భూములను లాక్కొని వారికి ఉపాధి లేకుండా చేయొద్దని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ప్రభుత్వాన్ని, అటవీశాఖ అధికారులను కోరారు. చుంచుపల్లి మండలం, పెనగడప పంచాయతి అటవీ ప్రాంతంలోని జగ్గారం, పాలవాగు, గడ్డిగుట్ట, జగ్గారం, మర్రిగూడెం ఆదివాసీ గూడేలను శనివారం అయన సందర్శించిన అనంతరం జగ్గారం గ్రామంలో అటవీశాఖ, ఆదివాసీ కుటుంబాలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సాబీర్ మాట్లాడుతూ దశాబ్దాల క్రితం బ్రతుకుదెరువుకోసం ఇతర ప్రాంతాల నుంచి వలసవచ్చిన ఆదివాసీ కుటుంబాలు పెనగడప శివారులో స్థిరనివాసాలు ఏర్పాటు చేసుకొని పోడు వ్యవసాయంపై జీవిస్తున్నారని, వీరికి అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూములపై హక్కులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, జిల్లా అధికార యంత్రంగంపై ఉందన్నారు. చట్టం ప్రకారం ఒక్కో కుటుంబం తొమ్మిది ఎకరాలలోపే పోడు సాగుచేసుకొని జీవిస్తున్నారని, అటవీ శాఖా అధికారులు వీరిని పోడు నుంచి దూరం చేసే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. గతంలో వీరు సాగుచేసుకుంటున్న భూములను స్వాధీనం చేసుకోవడంతో మిగిలిని భూమిని నాలుగు గ్రామాలకు చెందిన 200 ఆదివాసీ కుటుంబాలు సాగుచేసుకొని జీవిస్తున్నారని, ఈ భూమిని సైతం లాక్కునే ప్రయత్నాలు చేయడం సరైంది కాదన్నారు. భూములలు లాక్కునే ప్రయత్నాలు మానుకొని స్వేచ్ఛగా వ్యవసాయం చేసుకునే వెసులుబాటు కల్పించాలని, పోడు పట్టాలు మంజూరు చేయాలనీ కోరారు. సమావేశంలో సిపిఐ నాయకులు నీడలా సుధాకర్, మన్నెం వెంకన్న, కట్టా ఉదయ్, తాజుద్దీన్, కుంచం శ్రీనివాసరావు, మూతి శ్రీనివాస్, దస్తగిరి, ఖాసీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# యోగతో ఆరోగ్యం ఆనందం






**ఖమ్మం, నవభూమి జూన్ 21:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం త్రివేణి పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ యోగ శిక్షకులు మరియు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యురాలు మమత విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరి చేత సూర్య నమస్కారాలు ప్రాణాయామం వివిధ రకాల ఆసనాలు ధ్యానం సాధన చేయించారు. గత వారం రోజులుగా ప్రైమరీ, హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు యోగా ట్రైనర్ ఆధ్వర్యంలో యోగాసనాలు నేర్పించారు. ముగింపు కార్యక్రమంలో యోగా వలన మానవ మేధస్సు శారీరక, మానసిక దృఢత్వం కలిగి మానవుడు ఉన్నతంగా ఎదుగుతాడు.మానవ జీవితంలో యోగ యొక్క ప్రాముఖ్యత ఎలాంటిది యోగా ద్వారా మానవుని యొక్క మానసిక శారీరక వికాసం ఎలా జరుగుతుంది అనే అంశాలను త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు మధ్య ఆసనాలలో పోటీలు నిర్వహించారు. పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భారతీయ యోగ శాస్త్రం ప్రపంచానికి జీవన మార్గాన్ని నిర్దేశించిందని అన్నారు. కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల వైస్ ప్రిన్సిపల్స్ స్వప్న , ముస్తఫా,క్యాంపస్ ఇన్చార్జి ఛార్లెస్ , సందీప్ పాల్గొన్నారు.

## పోలీస్ బెటాలియన్‌లో
# యోగా దినోత్సవ వేడుకలు

- శారీరక, మానసిక సమస్యలకు యోగ పరిష్కారం
- బెటాలియన్ దళాధిపతి పెదబాబు



**సత్తుపల్లి, నవభూమి, జూన్ 21 :** ఒత్తిడి, ఆందోళనల మధ్య మనిషి మానసిక , శారీరక ప్రశాంతత కోల్పోతున్నారని ఇలాంటి పరిస్థితుల్లో యోగా ఒక శక్తివంతమైన ఆయుధంగా పనిచేస్తుందని గంగారం పోలీస్ బెటాలియన్ దళాధిపతి పెదబాబు అన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారంబెటాలియన్ ఆవరణలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. యోగ ఆసనాలు , సూర్య నమస్కారాలు పట్ల పోలీస్ అధికారులు, సిబ్బంది, విశ్వశాంతి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

బెటాలియన్ దళాధిపతి పెదబాబు మాట్లాడుతూ శరీరము, మనసు, ఆత్మ మూడింటిని సమతుల్యంగా ఉంచే జీవన విధానం యోగ అన్నారు.

ఆర్ట్ ఆఫ్ లివింగ్ లో యోగా, ధ్యాన శిక్షకులుగా పనిచేస్తున్న పనిచేస్తున్న వెంకట్, వెంకటరెడ్డి మాట్లాడుతూ ధ్యాన సాధన సక్రమంగా చేస్తే ఏకాగ్రత పెరుగుతుందన్నారు. చదువులో మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. డిప్రెషన్, ఆందోళన వంటి సమస్యలు తగ్గుతాయని వివరించారు.యోగ అంటే కష్టమైన ఆసనాలు కాదన్నారు. దానికి వయసుతో సంబంధం లేదన్నారు. మనసు ప్రశాంతంగా ఉంటుందని వివరించారు.అనంతరం యోగ శిక్షకులను కమాండెంట్ పెదబాబు, , సహాయ కమాండెంట్ రంగారెడ్డి ఇతర అధికారులు కలిసి సత్కరించారు. కార్యక్రమంలో బెటాలియన్ పోలీస్ అధికారులు, విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యోగాను జీవితంలో భాగం చేసుకోవాలి

## ప్రకృతి ఆశ్రమంలో యోగా డే







**కొత్తగూడెం జూన్ 21నవభూమి ప్రతినిధి:** యోగాను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవాలని, తద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాలను అదుపు చేసుకోవచ్చని పలువురు వక్తలు అన్నారు. శనివారం ప్రకృతి ఆశ్రమంలో అంతర్జాతీయ యోగాదినోత్సవాన్ని ఘనంగాజరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మనం శారీరకంగా బాగుంటేనే మన ఆరోగ్యం బాగుంటుంది.. మన కుటుంబం, సమాజం, ప్రపంచం బాగుంటుందన్నారు. 2025 సంవత్సరానికి గాను, యోగా నినాదాన్ని ముందుకు తీసుకు వెళ్లాలంటే భూమిని కాపాడుకుంటూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

యోగా వలన శరీర సమతుల్యత ఏర్పడుతుందనీ, స్వయం ప్రతిబంధక వ్యాధులు కంట్రోల్ లో ఉంటాయనీ, శ్వాసక్రియ కూడా నిలకడగా ఉంటుందన్నారు. శరీరంలో ఉన్న అవయవాల అన్నిటికీ రక్తప్రసరణ మెరుగవుతుందనీ, వెన్నెముక దృఢత్వం పెరుగుతుందనీ, నిత్యం పనుల ఒత్తిడితో సతమతమయ్యే వారి మనసుకి సాంత్వన చేకూరుతుందనీ వెల్లడించారు. సంపూర్ణ ఆరోగ్య సమాజ నిర్మాణం కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం, సమాజ ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే యోగాని సొంతం చేసుకోవాలని కోరారు. కార్యక్రమానికి అతిథులుగా పాల్గొని మాట్లాడినవారిలో.. సింగరేణి ఏజీఎం గోనె శ్రీకాంత్, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య, పర్యావరణవేత్త మొక్కల వెంకటయ్య, సింగరేణి రిటైర్డ్ జిఎం శనగ వెంకటేశ్వర్లు, ప్రముఖ వైద్యులు కనకరాజు, టేకులపల్లి సిడిపిఓ తార, రిటైర్డ్ సిడిపిఓ కనకదుర్గ లు మాట్లాడగా, రిటైర్డ్ వెటర్నరీ డాక్టర్ తిరుపాలు, ఆశ్రమం కో – ఆర్డినేటర్, యోగ ఇన్స్ట్రక్టర్ సుగుణ రావు, ఆశ్రమం సభ్యులు కే హెచ్ ప్రసాద్, కుమార్, జంపన్న, రాజేష్, విష్ణు కుమార్ పంచార్య, రాజమణి, శివ, శోభారాణి, స్వరూప, ఉమా, పిచ్చయ్య పాల్గొన్నారు. యోగ ఆసనాలను ప్రోటోకాల్ ప్రకారం సీనియర్ యోగ మాస్టర్ రాజేంద్రప్రసాద్, సుగుణారావులు చేయించగా, మన్ కీ బాత్ మొక్కల రాజశేఖర్ ఆధ్వర్యంలో

## శ్రీ ఆదర్శలో యోగా దినోత్సవం



**చింతకాని, నవభూమి జూన్ 21:** విద్యార్థుల మనోవికాసానికి యోగ ఎంతగానో ఉపయోగపడుతుందని శ్రీ ఆదర్శ విద్యాలయం కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో యోగ విశిష్టతను తెలుపుతూ శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులచే యోగ చేయించారు. యోగా జ్ఞాన సంపద విద్యార్థులకు, యువతకు ఎంతో అవసరమని తెలిపారు. యోగా విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు. యోగా వల్ల శారీరక, మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. యోగా చేయటం వల్ల విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెరుగుతోందని పేర్కొన్నారు. నిత్య జీవితంలో యోగా సాధన తో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చునని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు జొన్నలగడ్డ శ్రీనివాస్, అమరబోయిన సురేష్, పార్వతి, నాగదుర్గ, త్రివేణి, శైలజ, చందన, సుజాత, ప్రశాంతి పాల్గొన్నారు.

## భక్తుల సౌకర్యార్థం క్రియాస్క్ మిషన్ ప్రారంభం





**భద్రాచలం జూన్ 21 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో భక్తుల సౌకర్యం కోసం డిజిటల్ సేవల వినియోగంలో భాగంగా ఈరోజు ఫెడరల్ బ్యాంక్ వారు దేవస్థానానికి సమర్పించిన క్రియాస్క్ మిషన్ ను ఆలయ ఈవో శ్రీమతి ఎల్ రమాదేవి ప్రారంభించారు. ఆ తర్వాత అనేకమంది భక్తులు కియాస్క్ మిషన్ ఉపయోగించి తమకు కావాల్సిన ప్రసాదాలను పొంది ఈ సేవ చాలా ఉపయోగంగా ఉన్నది. నిమిషంలోపే మేము టోకెన్ పొంది ప్రసాదం స్వీకరించే విధంగా ఉన్నది .మా సమయం కూడా ఆదా అయింది. అని భక్తులు తమ అభిప్రాయాన్ని తెలియజేశారు.ప్రారంభోత్సవంలో ఆలయ ఈఈ రవీంద్రనాథ్ ఏ ఈ ఓ భవాని రామకృష్ణ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా యోగ దినోత్సవం



**గుండాల జూన్ 21 నవభూమి:** 21 జూన్ 2025 ప్రపంచ యోగ దినాన్ని పురస్కరించుకొని గుండాల మండలంలో గల ఎంపీపీఎస్ స్కూలు మైదానంలో యోగ చేయడం జరిగింది. ప్రతిరోజు ఉదయము యోగా చేయడం ద్వారా విద్యార్థులకు మంచి జ్ఞానము, ఆరోగ్యము, మానసిక ఒత్తిడి ఉన్న వారికి ఉల్లాసంగా ఉండే విధంగా వారి యొక్క మైండ్ సెట్ ని మార్పుగలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి గుండాల ఎంపీపీఎస్ స్కూలు విద్యార్థులు మరియు ప్రధాన ఉపాధ్యాయులు రమేష్ ఇతర సహ ఉపాధ్యాయులు శరత్, రాజ్యలక్ష్మి, వెన్నెల, ప్రమీల రాణి యోగా గురువు మంకిడి సుధాకర్ పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాతకు నివాళులు



**కొత్తగూడెం జూన్ 21 నవభూమి ప్రతినిధి:** స్వరాష్ట్ర పోరాటానికి స్ఫూర్తినిచ్చి, తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయులు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సంకు బాపన అనుదీప్ అన్నారు. శనివారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ 14వ వర్ధంతిని పురస్కరించుకొని చుంచుపల్లి మండలం రుద్రంపూర్ పంచాయతీలో పరిధిలో ఉన్న తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రాంగణంలో ఉన్నటువంటి ప్రొఫెసర్ జయశంకర్ నిలువెత్తు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమ చుక్కాని.. తెలంగాణ వాదాన్ని ప్రపంచానికి చాటిన మహోజ్ఞాని, తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత... తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు చెప్పి జనాలను జాగృతం చేసి తెలంగాణ రాష్ట్ర సిద్ధించడానికి తన జీవితాన్నే గెటప్ చేసిన మహనీయుడని అన్నారు. తెలంగాణ జనాలను సమీకరించి వారికి తెలంగాణ జరుగుతున్న అన్యాయాన్ని వివరించి పోరాటము తో పాటు రాజకీయ సమీకరణ ద్వారానే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించేలా చేసిన వ్యూహకర్త అని అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలపాటు పాటించారు. ఈ కార్యక్రమంలో రుద్రంపూర్ మాజీ సర్పంచ్ గుమ్మడి సాగర్, సిపిఐ పార్టీ రుద్రంపూర్ సెక్రెటరీ తోటరాజు, గూడెల్లి యాకయ్య, మందుల జయరాజు, మొహమ్మద్ ఉమర్ ఫారూఖ్, సౌల శ్రీనివాస్, ఫయాజ్, కత్తి రమేష్, మునవర్, గూడెల్లి ముఖేష్, ఎన్.డి రవితేజ, గుట్ట కింద శీను, గాదం శ్యామ్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు

### ఐటీడీఏ ఆధ్వర్యంలో
# అంతర్జాతీయ యోగా దినోత్సవం

- పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు
- ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి.బి రాహుల్








**భద్రాచలం జూన్ 21 నవభూమి ప్రతినిధి:** ప్రాచీన కాలం నాటి యోగాసనం భారతీయుల అమూల్య సంపదని, దీనిలోని విశేషమైన ఆరోగ్య రహస్యాలు తెలిసిన ప్రపంచ దేశాలన్నీ దీనిని ఆచరించి లబ్ధిపొందుతున్నాయని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం నాడు ఉదయం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంలో యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ ఆధ్వర్యంలో ఐటీడీఏ యూనిట్ అధికారులు గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల బాల బాలికలు మరియు ఇతర సిబ్బందితో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు మనం చేసే దయానందన కార్యక్రమాలలో నిత్య కృత్యంగా యోగాసనం చేయడం వలన మానసిక ఒత్తిడి తగ్గి మెదడుకు శక్తిని ఇస్తుందని, జీవన క్రియలను మెరుగుపరిచి రోగ నిరోధక శక్తి పెరిగి వ్యాధులను దూరం చేస్తుందని, జీర్ణక్రియను మెరుగుపరుస్తుందని, శ్వాసక్రియను మెరుగుపరిచి శరీరం అంతటికి చక్కటి ప్రాణవాయువుతో కూడిన మెరుగైన రక్తప్రసరణకు తోడ్పడుతుందని, ఇంకా ఎన్నో ప్రయోజనాలు ఉన్నవి కాబట్టి ప్రతి ఒక్కరూ భారతీయ సాంప్రదాయ యోగాని ఆచరించి దాని ఫలితాలు అనుభవించి సుఖవంతమైన, ప్రశాంతమైన ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని, గిరిజన సంక్షేమ శాఖలో పనిచేసే హెచ్ఎంలు, వార్డెన్లు, ఉపాధ్యాయులు ప్రతిరోజు క్రమం తప్పకుండా విద్యార్థిని విద్యార్థులకు యోగాసనంలో ముఖ్యమైన ఆసనాలు చేయించి వారి మేధాశక్తిని పెంపొందించుకునే విధంగా కృషి చేయాలని అన్నారు. అనంతరం భద్రాచలం శాసనసభ్యులు తెల్లంవెంకటరావు మాట్లాడుతూ ప్రతిరోజు యోగా సాధన చేస్తే మానసికంగా ఆరోగ్యంగా ఎంతో ఉత్తేజంగా ఉంటామని, యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని ఎంతో ఆరోగ్య ఆధ్యాత్మిక ప్రయోజనాలను చేకూరుస్తుందని, శ్వాస వ్యాయామాలతో కూడుకొని మనుషులకు ఉన్నటువంటి ఒత్తిడిని ఆందోళనను తగ్గించి నిరాశ నిస్పృహల నుండి బయటకు తీసుకు వస్తుందని అన్నారు. అనంతరం యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ మాట్లాడుతూ ఆరోగ్యంగా లేని మనిషి జీవితంలో ఏదీ సాధించలేడని, శాంతంగా ఉన్న వారే జీవితంలో ఏమైనా సాధించగలరని, యోగా అనేది మన మనసుకు మన ఆత్మని శరీరాన్ని ఏకం చేసే ఒక మహోన్నత సాధనం అని, పాఠశాలల్లో చదివే విద్యార్థినీ విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగ సాధన చేస్తే మీ యొక్క మేధాశక్తి నైపుణ్యాలు పెరిగి ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకుంటారని అన్నారు. అనంతరం యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ అందరి చేత వివిధ భంగిమలలో యోగాసనాలు చేయించారు. అనంతరం ఐటీడీఏ పీవో బి రాహుల్ సిబ్బంది సమక్షంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావును, యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఏ సున్నం రాంబాబు, ఎస్ ఓ భాస్కరన్, ఏ టి డి ఓ అశోక్ కుమార్, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, జి సి డి ఓ అలివేలు మంగతాయారు, ఐటీడీఏ కార్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది ఆశ్రమ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాల భారతి స్కూల్లో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు







**తల్లాడ, నవభూమి, జూన్ 21:** తల్లాడ యోగా దినోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకొని స్థానిక బాల భారతి విద్యాలయంలో %ంంఎ% పులబాల ఆధ్వర్యంలో మూడు రోజులుగా యోగ శిక్షణ శిబిరం నిర్వహించడం జరిగింది. శనివారం యోగా దినోత్సవం సందర్భంగా చిన్నారులకు యోగ కు సంబంధించిన యోగాసనాలు, సూర్య నమస్కారాలు, ప్రాణాయామం, నేర్పించడం జరిగింది. మన జీవితంలో యోగ ఒక ప్రక్రియ కొనసాగించడం వల్ల జీవితం ఆనందంగా ఆహ్లాదకరంగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో %ఖ.నా.వీ% విద్యా సంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ కుమార్, డైరెక్టర్ శ్రావణి, స్థానిక %హాా% సభ్యులు దారా విష్ణు మోహన్ రావు, బెల్లంకొండ ఆంజనేయులు, దుగ్గి దేవర అజయ్ కుమార్, గాదె నరసింహారావు, దాసరి కృష్ణారావు, ప్రిన్సిపాల్ తాళ్లూరి రామారావు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బూటకపు ఎన్‌కౌంటర్‌లపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలి

## సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు




**జూలూరుపాడు, జూన్ 21 (నవ భూమి ప్రతినిధి)**విలువైన ఖనిజ సంపదను కార్పొరేటర్లు అదాని,అంబాని లకు కట్టబెట్టాలనే దురుద్దేశంతో ప్రశ్నించే కమ్యూనిస్టులపై ప్రధాని నరేంద్ర మోదీ, హెూం మంత్రి అమిత్ షా కక్ష కట్టి బూటకపు ఎన్ కౌంటర్ లు చేయిస్తున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు విమర్శించారు. శనివారం సీపీఐ 13 వ మండల మహాసభకు భద్రాద్రి జిల్లా పార్టీ కార్యదర్శి షాబీర్ పాషా తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు పలువురు మావోయిస్టుల ఎన్ కౌంటర్ లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకవేళ కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోతే సుప్రీంకోర్టు ఈ కేసును సుమోటోగా స్వీకరించి న్యాయ విచారణకు ఆదేశించాలన్నారు.ఎన్ కౌంటర్ ఘటన పై ప్రధాని,కేంద్ర హెూమ్ మంత్రి శత్రు దేశంపై విజయం సాధించిన రీతిలో స్పందించడం విచారకరమని తెలిపారు.స్థానిక ప్రజల హక్కులు, వనరుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్న వారిని ఏకపక్షంగా అంత మొందించాలనే కుట్రలు సమంజసం కాదని పేర్కొన్నారు. ఇది శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యగా చూడాలని అన్నారు.2026 మార్చి 31 వరకు నక్సలైట్లను అంతముందిస్తామని లక్ష్యంగా పెట్టుకొని ఎన్కౌంటర్లు చేస్తుండడం,మరోపక్క తాము శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు ప్రకటిస్తున్నప్పటికీ పట్టించుకోకపోవడం ప్రజాస్వామ్య విధానం కాదని స్పష్టం చేశారు.పేద ప్రజలకు ఎర్ర జెండానే భరోసా అని,కష్టజీవులు, కర్షకులు,కార్మికుల హక్కుల కోసం పోరాడే పార్టీ సిపిఐ అని ప్రస్తుతించారు.సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, కమ్యునిజం అజేయంగా నిలుస్తుందని,ప్రపంచంలో అనేక దేశాలలో కమ్యునిస్టు ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయి అని తెలిపారు. నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సి పి ఐ పార్టీ ని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపించాలని పిలుపునిచ్చారు.

అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా మాట్లాడుతూ దోపిడీ,అణచివేతకు గురౌతూ దుర్భరజీవితం గడుపుతున్న ఏజెన్సీ పల్లె ప్రజల జీవన ప్రమాణాల మార్పుకు నంది పలికి ఆధునికతవైపు నడిపించింది ఎర్ర జెండా అని సమ సమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల అంతిమ లక్ష్యమనిఅన్నారు.అన్యాయం,దోపిడీ, అణచివేతలు ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుందని స్పష్టం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.

ఈ మహాసభలో సిపిఐ వైరా నియోజకవర్గ కన్వీనర్ ఎర్రబాబు,జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్,మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు,చంద్రుగొండ మండల కార్యదర్శి కేశవులు,నేరెళ్ల రమేష్,నాగుల్ మీరా,మధు,చాంద్ పాషా,వెంకటేశ్వర్లు,రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేసా చట్టానికి లోబడి భూ భారతి చట్టాన్ని అమలు చేయాలి

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు ముసలి సతీష్




**భద్రాచలం జూన్ 21 నవభూమి ప్రతినిధి:** భూ భారతి గ్రామసభల్లో రెవెన్యూ అధికారులు గిరిజననేతల దరఖాస్తులను పరిశీలించాలని భూభారతి చట్టంతో షెడ్యూల్ చట్టాలను అధికారులు కాలరాయెుద్దని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి. ముసలి సతీష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంతో ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో భూములపై గిరిజన నేతలకు హక్కులు కల్పించవద్దని ఆదివాసి కుల పర్యవేక్షణ చట్టాలను రెవిన్యూ అధికారులు కాపాడాలని ఆయన సూచించారు. అలాగే షెడ్యూల్ ఏరియాలో ప్రభుత్వ భూములు మొత్తం అన్యాక్రాంతం అవుతున్నాయని అలాంటి భూములు గిరిజన నేతల ఆధీనంలో ఉన్నాయని కిడ్నాప్ నేతల దరఖాస్తులను రెవిన్యూ అధికారులు పూర్తిగా పరిశీలించి ఏజెన్సీ సట్టా పరిధిలో ముందుకు పోవాలని వాడు సూచించారు గత ప్రభుత్వం షెడ్యూల్ ప్రాంతంలో సాదా బాయి నామ పేరుతో పార్లమెంటు చట్టం 1/70 ఉల్లంఘనకు పాల్పడి షెడ్యూల్ ఏరియాలో 40 సంవత్సరాలుగా గిరిజన నేతలకు కానీ పట్టాలు గత ప్రభుత్వం అయామ్ లో అయ్యాయని గుర్తు చేశారు మండలాల వ్యాప్తంగా గిరిజన నేతల నకిలీ సెటిల్మెంట్ పట్టాలను నియంత్రించాలని షెడ్యూల్ ఏరియాలో వలస గిరిజన నేతల అక్రమ పట్టాలను ముందుగా గుర్తించి రద్దు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీగా డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. 1/59,1/70 చట్టాలు అమల్లోకి వచ్చాక వలస గిరిజన నేతలు వేలాది ఎకరాల ములు కబ్జా చేశారని ఆయన అన్నారు. అందుకే షెడ్యూల్ ఏరియాలో సమగ్ర భూ సర్వే నిర్వహించాలని ముసలి సతీష్ అన్నారు. రాజ్యాంగ సట్టబద్ధత కలిగిన 1/70 చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలు ఉల్లంఘిస్తున్నాయని ఆయన తెలిపారు. అబాది గ్రామ కంఠం భూములకు షెడ్యూల్ ఏరియాలో నూతన చట్టం ద్వారా గిరిజన నేతలకు పట్టాలు జారీ చేయరాదని రెవిన్యూ అధికారులను ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ భూములు వలస గిరిజన నేతల ఆధీనంలో ఉన్నాయని ఆ భూముల దరఖాస్తులను రెవెన్యూ అధికారులు చట్ట పరిధిలో పరిశీలించాలని ఆయన అన్నారు. భూ భారతి చట్టంతో షెడ్యూల్ చట్టాలను రెవెన్యూ అధికారులు కాలరాయెుద్దని ఆయన జిల్లా అధికారులను ఆయన కోరారు. భారత రాజ్యాంగంలో ఐదవ షెడ్యూల్ ఆరవ షెడ్యూలు లో రాయబడిన విధంగా పోడు భూములలో ఆదివాసీలకు పట్టాలు కల్పించి హక్కులు కల్పించాలని 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు కొట్టుకున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఫారెస్ట్ అధికారులు గిరిజనుల చట్టాలను హక్కులను దృష్టిలో పెట్టుకొని వారి పైన దాడులను ఆపాలని 200 సంవత్సరాల నుండి ఆదివాసుల పైన దాడులు కొనసాగుతూనే ఉన్నాయని ఆదివాసి అంటే ఈ దేశ మూలవాసులే మొదటి తరం నుంచి రూపాంతరం చెందినా ఆదివాసులకు భూముల పైన హక్కులు కల్పించాలని ఆదివాసి హక్కులను చట్టాలను తిరస్కరిస్తున్న వారిపై సుప్రీంకోర్టు చర్యలు తీసుకోవాలని భారతదేశంలో 50 శాతం 50 కోట్ల మంది ఆదివాసి ప్రజలు ఉన్నారనీ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీగా డిమాండ్ చేసారు. లేనియెడల ఆదివాసి ఉద్యమాలు కొనసాగిస్తామని అన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం నూతన అధ్యక్షుడిగా లగడపాటి



**కొత్తగూడెం జూన్ 21 నవభూమి ప్రతినిధి:** లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం నూతన కమిటీ ఎన్నిక శనివారం జరిగింది. అధ్యక్షుడిగా లగడపాటి కార్యదర్శి కలవల చంద్రశేఖర్.కోశాధికారి శ్రీశైలం జయ కుమార్ ఎన్నికయ్యారు.అనంతరం జరిగిన నూతన సభ్యుల అభినందన సన్మాన సభలో సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు కోనేరు పూర్ణచంద్రరావు, మొరిశెట్టి. మోహన్ రావు , వర్ధన్ రావు మాట్లాడుతూ ఎంతోకాలంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం సభ్యుడిగా, కార్యదర్శిగా రెండుసార్లు సేవలు అందించిన లగడపాటి రమేష్ చంద్ ఈరోజు నూతన కమిటీకి అధ్యక్షుడిగా ఎన్నిక కావడం శుభ పరిణామం అని ఆయన ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు లయన్స్ సేవలను విస్తృతపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు జవహర్ రెడ్డి, షేక్. దస్తగిరి, బిక్కు లాల్, చెరకు. శ్రీనివాస్, మైనేని. మోహన్ రావు, వల్లబ్దాస్ దామోదర్ దాస్, కూర శ్రీధర్, కోనేరు. నాగేశ్వరరావు, కే. వెంకన్న, చంద్ర మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# దేహమే దేవాలయం యోగా సాధనే నివేదన

## యోగా డే సందర్భంగా పలు కార్య క్రమాలు





**జూలురుపాడు, జూన్ 21 (నవ భూమి ప్రతినిధి)**భారత్ లో పుట్టి విశ్వ వ్యాప్తంగా ఉన్న ప్రజానీకానికి ఆరోగ్య సంరక్షణ లో మేలైన ప్రక్రియ గా గుర్తింపు పొందిన యోగా ఐక్యరాజ్య సమితి దశాబ్ద కాలం క్రితం జూన్ 21వ తేదీని ప్రపంచ యోగా దినోత్సవంగా గుర్తించింది. ఆ సందర్భాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో ఆరోగ్యాభిలాషులు,ఉపాద్యాయులు, ఆయుష్ వైద్యులు,యోగా శిక్షకులు, ఆరోగ్య జీవన యాత్ర వాకర్స్ క్లబ్ సభ్యులు విస్తృత కార్యక్రమాలు చేపట్టారు.ఉదయ కాలం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేకంగా యోగా కార్యక్రమం నిర్వహించారు. యోగాసనాల వలన ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలు వివరించారు. వివిధ భంగిమలలో వేసే ఆసనాలు వాటి ఉపయోగం తెలియ జేశారు.మరొక కార్య క్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు యోగా అనంతరం ప్రధాన రహదారిలో యోగా చేయండి,ఆరోగ్యంగా ఉండండి. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని నినదిస్తూ అవగాహన ప్రదర్శన నిర్వహించారు. వెంగన్న పాలెం లో గల వైకుంఠ ధామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా యోగాభ్యాసకులు వేల్పుల బోస్ మాట్లాడుతూ ఆరోగ్యకర జీవనానికి యోగా ఔషదం వంటిదని దీని ద్వారా సకల శారీరక రుగ్మతలు తొలగుతాయి అన్నారు. క్రమ పద్ధతిలో చేయాలన్నారు. ఆహారాన్ని ఔషధంగా తీసుకోవాలన్నారు. దురదృష్టవశాత్తు ఔషధాలను ఆహారంగా తీసుకుంటున్నమన్నారు.దానిని తప్పించాటనికి ఏకకై మార్గం శారీరక వ్యాయామం అని స్పష్టం చేశారు. ఈ కార్య క్రమాలలో యునాని వైద్యులు రాజేంద్ర ప్రసాద్,ప్రధానోపాధ్యాయులు తప్పెట లక్ష్మీ నరసయ్య,ఉపాద్యాయులు రామిశెట్టి శ్రీనివాస రావు, శాంత కుమారి,ఉమా, లలిత,వాకర్స్ క్లబ్ సభ్యులు వేల్పుల బోస్,బండ్ల వెంకట్,తిప్పర్తి శివ, చిలుకూరు కోటేశ్వర రావు,నరేష్,ఉసికల భాస్కర్, తాళ్లూరి నవీన్,మద్దినేని కిరణ్, మార్కాపురి నరసింహా రావు,శ్రీకాంత్, ప్రేమ్ తది తరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో యోగ

**కొత్తగూడెం జూన్ 21,నవభూమి ప్రతినిధి:**ఇందిరానగర్ ప్రాథమిక పాఠశాల లో శనివారం జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్ ఆధ్వర్యంలో లో యోగ నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ యోగ జీవితంలో ఒక భాగం కావాలని, మానసిక ఒత్తిడి నుండి అనారోగ్యానికి గురికాకుండా యోగాసనాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు ప్రతిరోజు యోగ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. నూరి మెహర్ నిస, ఏఎన్ఎం సత్యవతి, ఆశ ఝాన్సీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చిన తర్వాతనే

# ఓట్లు అడగటానికి వస్తా

- మంత్రి పొంగులేటి
- గత ప్రభుత్వం బొమ్మ ఇల్లు చూపించి మాయమాటలు చెప్పి రెండుసార్లు అధికారంలోనికి వచ్చింది
- పోడు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్న వారిని అధికారులు ఇబ్బందులకు గురి చేయొద్దు
- పినపాక నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 225 కోట్లు
- 110 కోట్ల రూపాయలతో ఆళ్లపల్లి నుండి అని శెట్టిపల్లి రహదారుల నిర్మాణం
- పినపాక నియోజకవర్గ పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి









**కొత్తగూడెం జూన్ 21 నవభూమి ప్రతినిధి:** అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చిన తర్వాతనే మళ్లీ ఓట్లు అడగటానికి ప్రజల వద్దకు వస్తానని రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శనివారం పినపాక నియోజకవర్గం పర్యటనలో భాగంగా ఆళ్లపల్లి,గుండాల మండలాల్లో మంత్రి విస్తృతంగా పర్యటించి పలు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు,ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి పంపిణీ చేశారు.ఈ పర్యటనలో భాగంగా గుండాల మండలం జగ్గు తండా గ్రామం నుండి లక్ష్మీదేవిపల్లి వరకు రెండు కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఆళ్లపల్లి మండలం ఆళ్లపల్లిలో నూతనంగా మూడు కోట్ల 35 లక్షల రూపాయలతో నిర్మించిన కస్తూరిబా గిరిజన బాలికల పాఠశాల,వసతి గృహం, 82 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రహరీ గోడను మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆళ్లపల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులైన బత్తిని శ్రీలతా ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల 227 మంది లబ్ధిదారులకు మంజూరు. పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.గుండాల మండలం మామ కన్ను గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 20 లక్షల నిర్మాణ వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు.గుండాల మండలం లింగగూడెం గ్రామం లో చీమల గూడెం ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఇప్పల గుంపు వరకు కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గుండాల మండలంలో చిన్న ముత్తయ్య ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి గుండాల మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు 16 మందికి మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పర్యటనలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని విస్మరించిందని, పేద తల్లిదండ్రులకు వారి పిల్లలను చదివించాలని కోరిక ఉన్నప్పటికీ చదివించుకోలేని దుస్థితి గత ప్రభుత్వం కల్పించిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత అత్యాధునిక సదుపాయాలతో పేదవాడి పిల్లల భవిష్యత్తు ఆశయాలు నెరవేర్చే విధంగా పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని మంత్రి అన్నారు. బోధన, బోధనేతర సిబ్బంది తక్కువ వేతనాలతో ఇబ్బంది పడుతున్నారని తమ దృష్టికి వచ్చింది అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడిన తర్వాత కచ్చితంగా వారి యొక్క సమస్యలను నెరవేర్చుతామని హామీ ఇచ్చారు. గత సంవత్సరంలో పదవ తరగతి లో 100% ఉత్తీర్ణత సాధించేందుకు కృషిచేసిన ఆళ్లపల్లి కస్తూరి బా గిరిజన వసతి గృహ పాఠశాల సిబ్బందిని మంత్రి అభినందించారు. సిబ్బందికి కావలసిన అన్ని సౌకర్యాలు ప్రభుత్వం చూసుకుంటుందని, పేద విద్యార్థులు వారి భవిష్యత్ ఆశయాలను సాధించే విధంగా విద్య నేర్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి, మారుమూల గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గత ప్రభుత్వం పేదోడి కష్టాలను పట్టించుకోలేదన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగు పరుస్తూనే, గత ప్రభుత్వం చేపట్టిన మంచి కార్యక్రమాలను కొనసాగిస్తూ, ఈ ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పేదవారికి మెరుగైన వైద్య సహాయం కోసం 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ అమలు, పేద విద్యార్థుల సంక్షేమానికి 40 శాతం మిస్ చార్జీల పెంపు మరియు విద్యార్థుల కాస్మోటిక్ ఛార్జీలు 200 శాతం పెంచింది ఈ ఇందిరమ్మ ప్రభుత్వమే అని మంత్రి స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా ఈ రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. రైతు పండించిన పంటకు మద్దతు ధర చెల్లిస్తూనే సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ ఇచ్చిన ఘనత ఈ ఇందిరమ్మ ప్రభుత్వానిది అని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో 17 వేల కోట్ల రైతు రుణమాఫీ చేస్తే ఈ ఇందిరమ్మ ప్రభుత్వం కేవలం 10 నెలల్లో 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిందన్నారు. రైతుబంధు ద్వారా గత ప్రభుత్వం ఎకరానికి రెండు పంటలకు పదివేల రూపాయలు ఇస్తే ఈ ప్రభుత్వం 12000 రైతు భరోసా ఇస్తుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో బొమ్మ ఇళ్లను చూపించి ప్రజలకు మాయమాటలు చెప్పి రెండు సార్లు అధికారంలోకి వచ్చిందని, పేదల సొంతింటి కలను నెరవేర్చే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇండ్లకు ప్రతి ఇంటికి ఐదు లక్షల రూపాయల చొప్పున ఇస్తుందన్నారు. పినపాక నియోజకవర్గం లో 4,500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయగా వాటికై 225 కోట్ల రూపాయలను కేటాయించామన్నారు. ఇంకా మూడు విడతల్లో అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, చేసిన తర్వాతనే ఓట్లు అడగటానికి వస్తామన్నారు. ఆడబిడ్డ లేదా ఏ పేదవాడు ఇల్లు రాలేదని అసంతృప్తి చందనవసరం లేదని అర్హులైన ప్రతి పేదవాడికి విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని ఇది ఆరంభం మాత్రమే అని మంత్రి తెలిపారు.పినపాక నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా ఆళ్లపల్లి నుండి అనిశెట్టిపల్లి వరకు 36 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి 110 కోట్ల నిర్మాణ వ్యయంతో వచ్చే నెలలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామన్నారు. రేగళ్ల నుండి మర్కోడు డబుల్ రోడ్డు నిర్మాణం మరియు ఆళ్ల పల్లి మండలం నుండి కొత్త వెంకటాపురం త్రీఫేస్ కరెంటు లైన్ లో మంజూరు చేపడతామన్నారు. ఆళ్లపల్లి కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయవలసిందిగా విజ్ఞప్తులు వచ్చినందున అధికారులు ఈ ప్రాంతంలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారో చూసి 100 మంది కంటే ఎక్కువ విద్యార్థులు ఉంటే వెంటనే కాలేజీ స్థాపనకు చర్యలు చేపట్టవలసిందిగా కలెక్టర్ ను ఆదేశించారు. గిరిజన ప్రాంతంలో తరతరాల నుండి పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గిరిజనులు, గిరిజనేతరులను అటవీ శాఖ అధికారులు, ఇతర అధికారులు ఇబ్బంది పెట్టవద్దని మంత్రి ఆదేశించారు. పేదల కష్టం తీర్చడానికి ఏర్పడిన ఈ ప్రభుత్వంలో ఎంతో కాలం నుండి సాగు చేస్తున్న వారికి ఇటువంటి ఇబ్బందులు కలగా చేయవద్దని ఏదైనా సమస్యలు ఉంటే కలెక్టర్ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తారని మంత్రి తెలియజేశారు.

## త్వరలో 100 పడకల ఆసుపత్రి భవనం అందుబాటులోకి ఎమ్మెల్యే జారే









**కొత్తగూడెం / అశ్వారావుపేట జూన్ 21 నవభూమి ప్రతినిధి:** అశ్వారావుపేట లో కాన్పు కోసం ఇబ్బందులు తొలగిపోయాయని,ఇక్కడ మంచి సేవలు అందుతున్నాయని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. శనివారం అశ్వారావుపేట సి హెచ్ సి లో ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన మార్చురి రూమ్ ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు.కరోనా సమయం లో కాన్పుల కోసం ఈ ప్రాంత వాసులు పడ్డ కష్టాలు,తన వాహం లో గర్భిణలను కొత్తగూడెం, ఖమ్మం,భద్రాచలం తరలించిన విషయాలు గుర్తు చేసుకున్నారు.ఇక్కడ ఇప్పుడు అత్యధిక కాన్పులు అవుతున్నాయన్నారు. తాను ఎమ్మెల్యే కాగానే పోస్ట్ మార్టమ్ ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని తొలి ప్రతి పాదన మార్చురి రూమ్ నిర్మాణం కోసం చేసి,రద్దయిన దాన్ని తిరిగి సాధించి, ఈ రోజు ప్రారంభించానన్నారు.100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. నిర్మాణం ప్రారంభం అయిందన్నారు.మరో రెండు డయాలసిస్ బెడ్స్ పెట్టడానికి కోసం ప్రతిపాదనలు పెట్టామని ఎమ్మెల్యే వివరించారు. అనంతరం ఒపీ బ్లాక్ పరిశీలించారు.ఆసుపత్రి నిర్మాణ పనులు పరిశీలించి,సంబంధిత అధికార్లకు,కొంట్రాక్టర్ కు కొన్ని సూచనలు చేశారు.కొద్ది సేపు డి సి హెచ్ రవిబాబు, కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్ తదితరులతో కలసి యోగ యోగా చేశారు.సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణి చేశారు. ఎమ్మెల్యే కు ఆసుపత్రి సూపరింటెండెంట్ రాధా రుక్మిణి ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కాంగ్రెస్ నేత జూపల్లి రమేష్ సూపరింటెండెంట్ పుష్ప గుచ్చాలు అందచేశారు. డాక్టర్లు రాధా రుక్మిణి, విజయ్, మౌనిక, నీఖేష్, నాగరాజు, అర్షియా, నాయకులు చెన్న కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ కాలనీలో అంగన్వాడీ భవనం ప్రారంభం



**కొత్తగూడెం జూన్ 21 నవభూమి ప్రతినిధి:**లక్ష్మీదేవిపల్లి మండలంలోని గట్టు మల్ల గ్రామపంచాయతీ పరిధిలో గంగమ్మ కాలనీలో నూతనంగా నిర్మించబడిన అంగన్వాడీ కేంద్ర భవనాన్ని శనివారం ప్రారంభించారు. ఈ భవన నిర్మాణం టీం సంభవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, కన్స్ట్రక్షన్ స్పెషాలిటీస్ ఐటీ సర్వీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆర్థిక సహకారంతో పూర్తయ్యింది. సుమారు రూ రెండు లక్షల ఖర్చు చేశారు. ముఖ్య అతిథిగా పాల్వంచ ప్రాజెక్టు సీడీపీఓ లక్ష్మీ ప్రసన్న హాజరై, గ్రామస్థులతో కలిసి భవనాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ, పిల్లల పౌష్టికాహారం, శారీరక మానసిక అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ఆధునిక సదుపాయాలతో కూడిన కేంద్రం గ్రామానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో టీం సంభవ ఫౌండేషన్ ప్రెసిడెంట్ సద్గురు, సభ్యులు పురుషోత్తం, సత్య ప్రసాద్, హరీష్ కుమార్,వికాస్ సింగ్, సూర్య ప్రకాష్, ప్రియా, శివాజ సూపర్వైజర శారద, అంగన్వాడీ టీచర్ జ్యోతి ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

# వలస ఆదివాసీల సాగు భూముల జోలికి రావద్దు

## సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు



**బూర్గంపాడు జూన్ 21 నవభూమి:** బూర్గంపాడు మండలం ఇరవెండి గ్రామం కోస గుంపు వలస ఆదివాసీల సాగు భూముల్లో ఫారెస్ట్ అధికారులు బుల్డోజర్ తో కందకాలు త్రవ్వడాన్ని వెంటనే ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం నాడు ఫారెస్ట్ అధికారులు కందకాలు త్రవ్వడానికి వెళ్ళిన సాగు భూములు సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు గద్దల శ్రీనివాస్, మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలస ఆదివాసీల పై ఫారెస్ట్ అధికారుల చర్యలు సరియైనది కాదని విమర్శించారు. గత ఇరవై ఐదు సంవత్సరాలుగా ఇక్కడే నివాసం ఉంటూ పోడు సాగు చేసుకుని జీవిస్తున్నారని తెలిపారు. వారిపై ఫారెస్ట్ అధికారులు ఏకపక్షంగా సాగులో ఉన్న భూములను ఆక్రమించడం కోసం బుల్డోజర్ తీసుకువచ్చారని అన్నారు. బుల్డోజర్ ను అడ్డుకున్న ఆదివాసీ మహిళలను బలవంతంగా గుంజి పక్కకు నెట్టి వేయడం వల్ల వారికి గాయాలయ్యాయని అన్నారు. ఫారెస్ట్ అధికారుల చర్యలను సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందన్నారు, ఆదివాసీలపై అక్రమ కేసులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తప్పుడు కేసులు పెడితే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆదివాసీలకు అండగా సిపిఎం పార్టీ ఉంటుందని ధైర్యం చెప్పారు. వారికి ఆభూమి తప్ప వేరే ఆదారం లేదన్నారు. ప్రభుత్వం ఈ గ్రామానికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని మౌలిక వసతులు కల్పించిందని అన్నారు, ఇన్ని సంవత్సరాల తర్వాత ఇప్పుడు వెళ్లి ఆ భూములు ఖాళీ చేయాలి అని బలవంతం చేయడం సబబు కాదని అన్నారు. ఆదివాసి గిరిజనులకు అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వలస ఆదివాసీలకు ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెల్లం కోస తాటి పాండే కుండ రమేష్ తాటి ఉంగ మడకం సునీత మడకం నందిని లక్ష్మి తాటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను చైతన్యవంతం చేసిన దార్శనికుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్

## బీఆర్ఎస్ నేత సంకుబాపన అనుదీప్





**రుద్రంపూర్ జూన్ 21 నవభూమి:** తెలంగాణ ఉద్యమంలో ప్రజలకు దిశానిర్దేశం చేసిన మహోన్నత తాత్వికుడు, స్వరాష్ట్ర స్వప్నసాధకుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం రుద్రంపూర్ గ్రామంలో ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ అమరవీరుల స్మృతి ప్రాంగణంలో ఉన్న జయశంకర్ సార్ విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సంకు బాపన అనుదీప్ పూలమాలలు అర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం కడవరకు ఉద్యమ వ్యూహాలు రచించిన దర్శికుడు జయశంకర్ సార్. స్వాతంత్ర తెలంగాణ ఆవిర్భావానికి ఆయన ఆత్మను తుపానుగా మలిచారు. ప్రజలలో చైతన్యం నింపిన ఈ మహనీయుడి సేవలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి, అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు గూడెల్లి యాకయ్య మాట్లాడుతూ, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం సార్ చేసిన నిరంతర కృషి, పట్టుదలకు తెలంగాణ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారు. ఆయన ఆలోచనలు తెలంగాణ ప్రజలకు మార్గదర్శకం కావాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయ మిత్రులు ఎండి షబీర్, బీఆర్ఎస్ నేతలు మందుల జయరాజు, గుమ్మడి సాగర్, ఫయాజ్, ఎండి ఉమర్ ఫారూక్, మున్వర్, రఫీ, చిన్ని, మోహన్, గూడెల్లి ముఖేష్, రవితేజ, కంటాత్మకురి ముఖేష్, గాదం శ్యామ్, రమేష్, ప్రశాంత్, గుంజపడుగు రామచందర్, నాగమణి తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

## పాల్గొన్న ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి





**రుద్రంపూర్ జూన్ 21 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలోని నందా తండా, ధన్బాద్, గౌతమ్ పూర్, రుద్రంపూర్, పెనగడప గ్రామ పంచాయతీలలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి గారు పాల్గొన్నారు. మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆలమురళి పెదబాబు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ తదితర కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆత్మీయ సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ కాంగ్రెస్ పథకాలను మరియు గత ప్రభుత్వం చేసిన అప్పుల చిట్టాను వివరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ఏదో రకంగా ప్రభుత్వం ప్రజలకు ప్రతి పథకం చేరాలనే ఉద్దేశంతో అందరూ కలిసికట్టుగా పోరాడుతున్నామని అన్నారు. అంతేకాకుండా తెలంగాణ ప్రజల ఆకాంక్షలను అద్దం పట్టే విధంగా మెనూ పోస్టు రూపొందించడమే కాక వాటిని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలియజేయడానికి సంతోషిస్తున్నామన్నారు. గడ్డుకాలం నడుస్తున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. మున్ముందు కూడా మంచి మంచి కార్యక్రమాలతో ఇంకా అభివృద్ధి పదంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని వివరించారు. ఇంతకాలం ఎన్నుకోబడిన ఎమ్మెల్యేల కోసం ఎంపీల కోసం కష్టపడ్డారు. మీ కష్టానికి ప్రతిఫలంగా ఎన్నుకోబడిన ప్రతి నాయకుడు గెలిచారు. కానీ ప్రస్తుతం మీకోసం మీరు గెలవవలసిన సమయం ఆసన్నమైందని రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున నిలబడి పోయే వ్యక్తులు సత్తా చాటాలని అందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్ని విధాలుగా అండగా ఉంటారని తెలియజేశారు. తదనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జేమ్స్ సునీల్ ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి గారిని సన్మానించి గ్రామంలో ఉన్న కొన్ని సమస్యలను వివరించారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కరిస్తానని చెప్పారు. ఇట్టి ఆత్మీయ సమ్మేళనంలో ధన్బాద్ గ్రామ ప్రజలు, మహిళా మణులు, మహిళ నాయకురాలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**ఖమ్మం, క్రైం, నవభూమి, జూన్ 21 :** ఒత్తిడిని దూరం చేసి మానసికానందాన్ని, శారీరకంగా దృఢంగా మార్చే దివ్యఔషధమే యోగా అని అడిషనల్ డీసీపీ లాఅండ్ఆర్డర్ ప్రసాద్ రావు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కారించుకొని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పర్యవేక్షణలో ఖమ్మం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా అనేది భారతదేశంలో ఉద్భవించిన పురాతన భౌతిక, మానసిక మరియు ఆధ్యాత్మిక అభ్యాసం మని అన్నారు. యోగ అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని, శ్వాస వ్యాయామాలతో కూడుకుని, మనుషులలో ఉన్నటువంటి ఒత్తిడిని, ఆందోళనను తగ్గించి, నిరాశ, నిస్పృహల నుండి బయటకు తీసుకురావడానికి ఉపయోగపడుతుందని అన్నారు. వీటిపై అవగాహన పెంచుకోవడం కోసమే ప్రతి ఒక్కరూ ప్రపంచ యోగా దినోత్సవం జరుపుకోవాలని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డిసిపి (ఏఆర్)కుమారస్వామి, ఏసిపి (ఏఆర్) సుశీల్ కుమార్, నరసయ్య, ఆర్ఐ లు కామరాజు, శ్రీశైలం, నాగుల్ మీరా, సిఐలు మోహన్ బాబు, స్వామి, శ్రీహరి, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.



# ఆటో బోల్తా పడి ముగ్గురు వైద్య కళాశాల విద్యార్థులకు గాయాలు

**కొత్తగూడెం జూన్ 21 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ కే ఎస్ ఎం ప్రభుత్వ వైద్య కళాశాల నుండి శుక్రవారం సాయంత్రం ఐదుగురు విద్యార్థుల హాస్టల్ కు వెళ్తున్న ఆటో బోల్తా పడడంతో ముగ్గురు.గాయపడ్డ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది జ్ఞానేశ్వరి, కళ్యాణి, సింధుకి గాయాలయ్యాయి. జ్ఞానేశ్వరి కి కాలర్ బోన్ విరిగింది వైద్య కళాశాల ఆస్పత్రిలో వైద్యం అందిస్తున్నారు. ఈ సంఘటనపై వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ను నవభూమి ప్రతినిధి వివరణ కోరగా వైద్య కళాశాలకు ప్రభుత్వం బస్సులు కేటాయించలేదని, ప్రైవేట్ బస్సుల ద్వారా విద్యార్థులను తరలిస్తున్నామని, కొందరు విద్యార్థులు బస్సు ఫీజు కట్టలేక ప్రైవేట్ వాహనాల్లో వెళ్తున్నారని వివరణ ఇచ్చారు.

# సైబర్ నేరస్తుడి అరెస్ట్



**ఖమ్మం, క్రైం, నవభూమి, జూన్ 21:**ఆన్లైన్ లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 1.62 కోట్ల రూపాయలు మోసం చేసిన కేసులో ఒకరిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు నాగర్ కర్నూల్ లో అరెస్టు చేసినట్లు ఖమ్మం సి.పి. సునిల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాలోని బోనకల్ మండలానికి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ కి ఫోన్ చేసి ఆన్లైన్ లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్ మరియు ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 1.62 కోట్ల రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో కొంత డబ్బు అకౌంటికి వెళ్ళిన నేరస్థుడు అయిన నేనవత్ అఖిల్ ని గుర్తించి నాగర్ కర్నూల్ జిల్లాలో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఇదే కేసులో గతంలోను నలుగురు నేరస్థులను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు. ఈ కేసు విచారణలో ముఖ్యపాత్ర వహించిన సైబర్ క్రైం డి.ఎస్పీ సి హెచ్. ఆర్ వి. ఫణిందర్, ఎస్సై లు రంజిత్ కుమార్, విజయ్ కుమార్ సైబర్ క్రైం సిబ్బందిని సి.పి అభినందించారు.

# గుండాల మండలంలో పొంగులేటి సుడిగాలి పర్యటన

- పలు అభివృద్ధి పనులుకు శంకుస్థాపన
- ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణి







**గుండాల జూన్ 21 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం జగ్గు తండా గ్రామంలో సుమారు రెండు కోట్ల 50 లక్షల రూపాయలతో జగ్గు తండా నుండి లక్ష్మీదేవి పల్లి వరకు బీటీ రోడ్డు, శంకుస్థాపన, మామకన్ను గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభం, తురుబాక గ్రామంలో భూమి పూజా, చీమలగూడెం ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఇప్పలగుంపు వరకు నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న రెవెన్యూ శాఖ, గృహ నిర్మాణ శాఖ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మీరు గెలిపించిన ఇందిరమ్మ ప్రభుత్వం పేదవాడి కలలను నెరవేర్చేందుకు పనిచేస్తుందని తెలిపారు. గత పాలకులు ఎనిమిదిన్నర లక్షల కోట్ల రూపాయలు అప్పు ప్రభుత్వం పై భారం వేసిన పేదవాడికి న్యాయం జరిగే విధంగా ఇస్తామని చెప్పిన పథకాలను అమలుపరుస్తూ పేదవాడి కళ సొంత ఇంటి నిర్మాణం నీ దృష్టిలో పెట్టుకొని ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం పినపాక నియోజకవర్గానికి 4,500 ఇల్లు మంజూరు చేశానని మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలుపుతూ అర్హులైనటువంటి ప్రతి పేదవాడి కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే బాధ్యత నాది అని తెలిపారు,రైతులకు రుణమాఫీ, సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్, రైతు బీమా, రైతు వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లు వరకు ఫ్రీ కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వంటి మహొత్తరమైన కార్యక్రమాలను చేపడుతూ ముందుకు పోతున్న పేదవాడి ప్రభుత్వాన్ని ఇందిరమ్మ ప్రభుత్వాన్ని అసెంబ్లీ ఎన్నికల్లో, పార్లమెంట్ ఎన్నికల్లో ఆశీర్వదించినట్లు స్థానిక ఎన్నికల్లో కూడా దీవించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు మండల నాయకులకు,గ్రామ ప్రజలకు అధికారులకు అభినందనలు తెలియపరచిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్ గారు, కలెక్టర్ జి జితేష్ పాటిల్ గారు, ఐ టి డి ఓ పీఓ రాహుల్, ఎస్పీ రోహిత్ రాజు, ప్రభుత్వ అధికారులు, డి సి సి బి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి బి అయోధ్య, మండల అధ్యక్షులు ముత్యమాచారి, పినపాక నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, మండల యువసేన కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ ఖదీర్, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు అశోక్, ఎఎంసీ డైరెక్టర్ ఊకె బుచ్చయ్య, మాజీ ఎం పి పి చాట్ల పద్మ, మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

# జేఎన్టీయూహెచ్‌లో ఉత్సాహంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**కూకట్‌పల్లి, జూన్ 21 నవభూమి ప్రతినిధి :** జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్టీయూహెచ్)లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయ నేషనల్ సర్వీస్ స్కీమ్ విభాగం ఆధ్వర్యంలో ఇండోర్ స్టేడియంలో ఈ వేడుకలు నిర్వహించబడ్డాయి. కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎస్. శోభా రాణి స్వాగత ప్రసంగంతో ప్రారంభించారు. అనంతరం ప్రొఫెసర్ జి. వెంకట నరసింహ రెడ్డి (ప్రిన్సిపాల్, యూసీఈఎస్‌టిహెచ్), ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు (రిజిస్ట్రార్), ప్రొఫెసర్ కె. విజయకుమార్ రెడ్డి (రెక్టర్) యోగా ప్రాముఖ్యతపై విలువైన ప్రసంగాలు చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశ్వవిద్యాలయ గౌరవ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషెన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...జూన్ 21 ఉత్తర గోళార్థంలో సంవత్సరంలోని పొడవైన రోజు కావడం వల్ల దీనిని ప్రకాశాన్ని, జీవశక్తిని సూచించే రోజుగా పరిగణిస్తారు. అందుకే ఈ రోజున యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తారు. యోగా శారీరక ఆరోగ్యంతో పాటు భావోద్వేగ నియంత్రణ, మానసిక శాంతికి ఉపయుక్తమైంది. విద్యార్థులు చదువుల ఒత్తిడిని అధిగమించేందుకు యోగాను నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. తరువాత వివేకానంద యోగా అనుసంధాన సంస్థ నుండి వచ్చిన సర్టిఫైడ్ ఇన్‌స్ట్రక్టర్ శ్రీమతి పద్మజా సోమరౌతు నేతృత్వంలో ఒక గంటపాటు యోగా సెషన్ నిర్వహించారు. ఇందులో పలు ఆసనాలు, ప్రాణాయామాలు, ధ్యాన పద్ధతులు ప్రదర్శించబడ్డాయి. కార్యక్రమం ముగింపు సందర్భంగా ప్రొఫెసర్ శోభా రాణి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు, వాలంటీర్లకు ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థుల్లో ఆరోగ్యపరమైన, మానసిక శ్రేయస్సుతో కూడిన జీవనవిధానాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను తరచూ నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.



# అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు
- బయ్యారం మండల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి









**ఇల్లెందు జూన్ 21 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని బయ్యారం మండలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం పర్యటించారు. పేద బడుగు, బలహీన, అన్ని వర్గాల అభివృద్ధి... సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కంబాలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీల పంపిణీ, బయ్యారం మండల కేంద్రం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం భూమి పూజ చేసి, గొల్లగూడెం బ్రిడ్జి , బీటీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన, కొత్తపేట గ్రామంలో రూ. 3. కోట్ల ఐదు లక్షలతో హాస్టల్ భవన నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం ఇందిరమ్మ ప్రభుత్వం ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తు ఉందని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో సొంత ఇంటి నిర్మాణం కోసం ఎలాంటి పథకాలు ప్రవేశపెట్టలేదని ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదవాడి సొంత ఇంటి కల సాకారం చేయడానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి ఇండ్లు మంజూరు చేసి నిర్మించడం జరుగుతుందని అన్నారు. మొదటి విడతలో ప్రతీ నియోజకవర్గానికి 3500, ఇల్లందు నియోజకవర్గం గిరిజన ప్రాంతం అవ్వడంతో మరో వెయ్యి ఇండ్లు అధికంగా ఇచ్చినట్లు తెలిపారు. రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సహాయం మంజూరు చేయడం, రైతు రుణమాఫీ , రైతు బీమా, రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. మహిళా సాధికారత కోసం ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం పెట్రోల్ పంపులు నిర్వహణ, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. ఆరు గ్యారెంటీల ద్వారా అన్ని వర్గాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

ప్రభుత్వం ఎడ్యుకేషన్, హెల్త్ లపై ప్రత్యేక శ్రద్ధ వహించిందని అందులో భాగంగానే కొత్తపేట లో రూ. మూడు కోట్ల 25 లక్షల వ్యయంతో వసతి గృహం నిర్మాణం కోసం శంకుస్థాపనలు చేయడం జరిగిందని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇల్లెందు నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం





**తల్లాడ, నవభూమి, మే 22:** తల్లాడ మండల ప్రభుత్వం హెూమియో వైద్య శాల డాక్టర్ నీలిమ ఆధ్వర్యంలో మే నెల 27/5/25 నుంచి యోగాకు సంబంధించిన. యోగాసనాలు ప్రజలలో విద్యార్థిని విద్యార్థులలో, వయోవృద్ధులకు, యువతకు ప్రభుత్వ అధికారులకు, మరియు సిబ్బందికి, యోగ ఇన్స్ట్రక్టర్ శ్రీదేవి ద్వారా మండల ఎడిషన్ స్కూల్స్ ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కల్పిస్తూ హెూమియో వైద్య క్యాంపులు నిర్వహిస్తూ ఈరోజు ముగింపు రోజైన 21/06/25 న తల్లాడ మండల జిల్లా పరిషత్ హై స్కూల్ నందు అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవ కార్యక్రమమును ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఎమ్మార్వో వంకాయల సురేష్, ఎంపీడీవో సురేష్, ఎంఈఓ దామోదర్ ప్రసాద్, పి హెచ్ సి డాక్టర్ రత్న మనోహర్, సి హెచ్ ఓ భాస్కర్, సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య మరియు సిబ్బంది పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉంగరాల వెంకటేశ్వరరావు, మరియు ఉపాధ్యాయులు , గ్రామ పంచాయతీ అధికారి కృష్ణారావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ మరియు సిబ్బంది ఎస్సీ హాస్టల్ వార్డెన్ సుజాత పోలీస్ అధికారులు ప్రభుత్వ హెూమియో వైద్యశాల డాక్టర్ నీలిమ, యోగ ఇన్స్ట్రక్టర్ శ్రీదేవి, సిబ్బంది గౌతమి రాంప్రసాద్ పి టి ఎస్ జాన్ బి తదితరులు పాల్గొని. ఈ కార్యక్రమాన్ని ఎంతో విజయవంతం చేసినందుకు డాక్టర్ నీలిమ అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## ఖమ్మం జిల్లా కలెక్టర్‌ను కలిసిన విశ్వబ్రాహ్మణ సంఘ ప్రముఖులు



**తల్లాడ, నవభూమి, జూన్ 21:** తల్లాడ మండల విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రుద్రాక్ష నరసింహ చారి సమక్షంలో పలువురు సుబ్రమణ్య ప్రముఖులు కలెక్టర్ ఛాంబర్లో కలిసి యూనియన్ తెలిపారు ఈ మేరకు కలెక్టర్ ను కలిసి వారు పుష్పగుచ్ఛం అందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. వారిలో మాజీ ఎంపీటీసీ రుద్రాక్ష బ్రహ్మం, తాటికొండ కృష్ణ, గంటల వెంకటాచారి, ఈరోజు రవి, కొక్కొండ సత్యం, మల్లెల వెంకటాచారి, రుద్రాక్ష రామకృష్ణ చారి, సత్తెనపల్లి లక్ష్మాచారి, వీరభద్రాచారి, తాటికొండ వెంకటేశ్వర్లు, నరేష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బట్టిపై కపిలవాయి ఆరోపణలు నిరాదారము: చీళ్ళ నాగేశ్వరరావు



**సత్తుపల్లి, నవభూమి, జూన్ 21 :** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పై రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ చేసిన ఆరోపణలు నిరాధారమని సౌత్ ఇండియా రాహుల్ గాంధీ యూత్ ఫోర్స్ నాయకుడు చీళ్ళ నాగేశ్వరరావు అన్నారు. పది సంవత్సరాల కెసిఆర్ పాలనలో విధ్వంస మైన రాష్టాన్ని ఒక్కొక్కటిగా సరిచేస్తూ అభివృద్ధికి బాటలు వేస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో పజలకు ఇచ్చిన హామీలలో భాగంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంతరెడ్డితో కలిసి పాలనలో తనదైన ముద్ర వేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఉనికిలో లేని పార్టీ అధ్యక్షుడు కాపిలవాయి విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. దిలీప్ కుమార్ అవివేకం, అవగాహనా రాహిత్యానికి ఈ విమర్శలే నిదర్శనమన్నారు.

## అసెంబ్లీ ఆవరణలో తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ విగ్రహం ఏర్పాటు చేయాలి

### సృజన సాహితీ సమాఖ్య విజ్ఞప్తి



**సత్తుపల్లి నవ భూమి జూన్ 21 :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ విగ్రహాన్ని రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేయాలని సృజన సాహితీ సమాఖ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. జయశంకర్14వ వర్ధంతి కార్యక్రమాన్ని సత్తుపల్లి లోని సృజన కార్యాలయంలో శనివారం నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి విద్యార్థులతో కలసి సృజన నిర్వహకులు పుష్పాలతో నివాళి ఘటించారు. ఈ సందర్భంగా సృజన ప్రధాన కార్యదర్శి గార్లపాటి రామకృష్ణ, ప్రచార కార్యదర్శి బొల్లేపల్లి మధుసూదన రాజు లు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర పోరాటంలో కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ ప్రజలకు ఎంతో స్ఫూర్తిని అందించారన్నారు. మేధావులు, ఉద్యోగులు, విద్యార్థులతో పాటు తెలంగాణ మారుమూల గ్రామాల ప్రజలకు సైతం అర్థమయ్యే రీతిలో ఆంధ్ర ప్రదేశ్ చేస్తున్న వనరుల దోపిడీని కులం కుశంగా వివరించారన్నారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తి ప్రత్యేక రాష్ట్ర అవతరణకు నాంది వాచకం అన్నారు. అటువంటి మహనీయుని విగ్రహం తెలంగాణ అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేయకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా పాలకులు జరిగిన తప్పిదాలను గుర్తించి సవరించుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో జయశంకర్ సార్ విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయటం ద్వారా భవిష్యత్ తరాలకు ఆయన చేసిన సేవలను తెలుసుకునేలా చేయాలన్నారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి కృషిచేసి జన హృదయాలలో తెలంగాణ జాతిపితగా సుస్థిర స్థానాన్ని పొందారన్నారు. కార్యక్రమంలో సృజన నిర్వాహకులు పసుపులేటి నాగేశ్వరరావు, పల్లం పిచ్చయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## నగర విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జయశంకర్ సార్ వర్ధంతి



**ఖమ్మం, నవభూమి జూన్ 21:** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతిని నగర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. దంసలాపురం ఫ్లై ఓవర్ ముందు ఉన్న జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం నగర అధ్యక్షులు గౌరోజు వసంత్ బాబు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఆయన చేసిన ఉద్యమం ముందు తరాలకు స్ఫూర్తిగా గుర్తుండిపోతుందన్నారు. ప్రొఫెసర్ గా ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలబెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అనేక ఒత్తిళు , ఇబ్బందులు కలిగినప్పటికీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఆయన ఉద్యమించిన తీరు మరువలేనిధని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి దేశరాజు వెంకటేశ్వర్లు, కోశాధికారి నందిగామ వీర బ్రహ్మచారి, జిల్లా ఉపాధ్యక్షులు విజయగిరి సదనందచారి, ఓబిసి నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, సభ్యులు విశ్వనాథులు పాపాచారి, కొమరగిరి రామాచారి, కన్నోజు గురు బ్రహ్మచారి, అన్నదేవర వీరభద్ర చారి, కె.వి చారి, బాణాల వీర బ్రహ్మచారి, ఎం మోహనా చారి, నాగార్జునపు బ్రహ్మం, అనసూరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక ప్రశాంతత

### ఘనంగా శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాలలో యోగా దినోత్సవం



**ఖమ్మం నవభూమి జూన్ 21:** యోగాతో మానసిక ప్రశంస చేకూరుతుందని తెలంగాణ శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీ మల్లంపేట శ్రీధర్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక మమత హాస్పిటల్ నందిగల శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాలలో శనివారం యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో మానసిక ఒత్తిడితో విద్యార్థులు సతమతం అవుతున్నారని, ఈ ఒత్తిడిని కేవలం కొన్ని నిమిషాల పాటు యోగాసనాలు చేయడం ద్వారా విద్యార్థులు అధికమించబోతున్నారు. పతంజలి మహర్షి ద్వారా భారత దేశంలో రూపుదిద్దుకుంటున్న యోగాను నేడు ప్రపంచంలోనే దాదాపు అన్ని దేశాలు అనుసరిస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరు దైనందన జీవితాన్ని ఆహ్లాదంగా గడప వచ్చని ఆయన తెలిపారు విద్యార్థులు తెలుపు రంగుల దుస్తులు ధరించి పాఠశాల ప్రాంగణంలో యోగాసనాలు చేపట్టారు. ప్రణాయము త్రికోణ, వజ్ర, పర్వతాసనాలు విద్యార్థులకు యోగ గురువు నేర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్స్ టిఎల్ఎన్ శర్మ, జి నాగ ప్రవీణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కుల వృత్తులను కాపాడాలి

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్





**ఖమ్మం, నవభూమి జూన్ 21 :** తరతరాలుగా కులవృత్తినే నమ్ముకుని అనేక జాతులు తమ జీవనవిధానాన్ని కొనసాగిస్తున్నాయని కులవృత్తులను కాపాడాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, గుండ్లపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలోని మొగిలి పాపిరెడ్డి ఫంక్షన్ హాల్ నుండి బల్లేపల్లి వరకు నాయి బ్రాహ్మణులు శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ మాట్లాడుతూ.. కులవృత్తులను కాపాడడానికి ప్రభుత్వాలు ప్రత్యేకమైన చట్టాలను తీసుకురావాలని డిమాండ్ చేశారు. తరతరాలుగా చదువు ఉద్యోగాలను వదిలేసి ప్రజా శ్రేయస్సు దృష్ట్యా కులవృత్తినే నమ్ముకొని జీవన విధానాన్ని కొనసాగిస్తున్నామని అన్నారు. కానీ కొన్ని కార్పొరేట్ శక్తులు కులవృత్తులను కొల్లగొట్టేందుకు కార్పొరేట్ సెలూన్లను ఏర్పాటుచేసి యదేచ్ఛగా వ్యాపారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ సెలూన్ లు లాభాల వరకే పని చేస్తాయని ఇది సమాజానికి మంచిది కాదని హితవు పలికారు. ప్రజలతో మమేకమై ప్రతి కార్యక్రమంలో కులవృత్తులను కాపాడుకుంటూ ప్రజా సేవలో భాగంగా పనిచేసే కులాల వారికి ప్రాధాన్యత నివ్వాలన్నారు. కార్పొరేట్ శక్తులకు అవకాశం ఇస్తే మంచి చెడులకు అవకాశమే ఉండదన్నారు. కార్పొరేట్ సెలూన్లను తొలగించే వరకు పోరాడుతామని, దీనిని జిల్లా వ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేసి కులవృత్తులను కాపాడుకుంటామని అన్నారు. కులవృత్తులపై ఆధారపడిన వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లాలోని ముగ్గురు మంత్రులకు విన్నవించామని వారు సానుకూలంగా స్పందించారని జగదీష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా నాయకులు, నగర సభ్యులు, తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

## రెజొనెన్స్ శ్రీనగర్‌లో

# అంతర్జాతీయ యోగా డే




**ఖమ్మం, నవభూమి జూన్ 21:** విద్యార్థి దశలోనే ఏకాగ్రత, కమశిక్షణ, దేశభక్తి అలవరుచుకోవడానికి యోగ చక్కటి మార్గం అని శ్రీనగర్ కాలనీ రెజొనెన్స్ స్కూల్ డైరెక్టర్ కొండ శ్రీధర్ పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగా ఆసనాలు విద్యార్థుల కోలాహలంతో యోగా దేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ 2015 నుండి ప్రతి సంవత్సరం అంతర్జాతీయ యోగా డే నిర్వహిస్తున్నామన్నారు. యోగా ద్వారా ఏకాగ్రత, క్రమశిక్షణ ఏవిధంగా మెరుగు పరుచుకోవచ్చో విపులంగా చెబుతూ యోగా అనేది 5000 సంవత్సరాల నుండి భారత దేశంలో ఉన్న జ్ఞానము యొక్క అంతర్భాగమన్నారు. యోగా మతమునకు సంబంధించినది కాదనీ ఇది ఒక జీవన విధానం మనిషి యొక్క అంతర్గత శక్తులను నియంత్రించుకుంటూ ఆనందం, ఆరోగ్యంతో జీవించడ నిజానికి మానవుని యొక్క అనంతమైన మేధాశక్తి, ఆత్మశక్తి కలయకని విజ్ఞానశాస్త్ర ప్రకారము యోగా అంటే పరిపూర్ణ జీవనసార విధానము అని విద్యార్థులకు యోగా యొక్క ప్రాముఖ్యతను వివరించారు. యోగా వలన ఒత్తిడి, ఆందోళన, నిరాశ, నిస్పృహలను దూరం చేసి మానసిక, శారీరక ధృడత్వాన్ని పెంపొందించేందుకు రెజొనెన్స్ శ్రీనగర్‌లో యోగా టీచర్‌తో యోగా తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే యోగా, మంచి ఆహారపు అలవాట్లను పాటించటం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితం జీవిస్తూ ఉన్నత స్థాయిని అదిరోహించవచ్చని, యోగాసనాలు శరీరానికి ఆరోగ్యాన్ని మంచి ఆకారాన్ని ధృఢత్వాన్ని, శక్తిని ఇస్తాయన్నారు. అందుకే పెద్దవారైనా, చిన్నవారైనా ఆసనాలు వేయటానికి ఇష్టపడతారనీ సాధన చేస్తున్న కొద్ది ఆసనాల వెనుక ఉన్న అంతరార్థం బాగా అవగాహనకు వస్తుందని, అనతి కాలంలోనే యోగాని ప్రపంచమంతా గుర్తించి సంవత్సరంలో ఒక రోజును కేటాయించటం చాలా సంతోషమని ప్రతిరోజూ యోగా చేయటం వలన పిల్లలు, పెద్దలు అందరూ ఆరోగ్యవంతమైన జీవితం జీవిస్తారని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి.వి.ఆర్.మురళీమోహన్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏసీబీకి పట్టుబడ్డ కంప్యూటర్ ఆపరేటర్



**బూర్గంపాడు జూన్ 21 నవభూమి:** బూర్గంపాడు తహసిల్దార్ కార్యాలయంలో అవినీతిపై ఆంధ్రప్రదేశ్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో టైపిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్ అయిన సిహెచ్ నవక్రాంత్ ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. బాధితుల సమాచారం మేరకు, రేషన్ కార్డ్ అప్లోడ్ చేసి ప్రాసెస్ చేయడానికి రూ. 4,000 లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. బాధితులు దీనిపై ఏసీబీకి ఫిర్యాదు చేయడంతో, అధికారుల తక్షణ స్పందనతో పక్కా వ్యూహం ప్రకారం తనిఖీ చేపట్టారు. శనివారం నవక్రాంత్ బాధితుల నుండి రూ.2,500 లంచం తీసుకుంటుండగా, ఏసీబీ డిఎస్పి వై. రమేష్ ఆధ్వర్యంలో జరిపిన దాడిలో నేరానికి పాల్పడుతూ పట్టుబడ్డారు. అనంతరం నవక్రాంత్‌ను అదుపులోకి తీసుకొని మరింత విచారణ ప్రారంభించారు.

# యోగా అనేది ఆరోగ్య మార్గం

## బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు



**ఖమ్మం, నవభూమి జూన్ 21.** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ కాలేజ్, బొమ్మ క్యాంపస్ లు ఆధ్యాత్మిక శాంతి, ఆరోగ్య సందేశాలతో నిండిపోయింది. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుతో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యోగా వేడుకల్లో భాగంగా, ఖమ్మం జిల్లా నేతలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, యోగా సాధకులు పెద్ద ఎత్తున పాల్గొని యోగా అనుభూతిని పంచుకున్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమం యోగా ప్రాముఖ్యతను ప్రజల్లో ప్రతిధ్వనించేలా సాగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ యోగా మన భారతీయ సంస్కృతికి అంతర్భామని ఇది ఆరోగ్యానికి మూలస్తంభం వంటిది అన్నారు. జీవితం పట్ల మన దృక్పథాన్ని మార్చే సాధనమని మన దేశ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా నిలబెట్టే స్థాయికి యోగా ఎదగడం ప్రతి భారతీయుడిగా గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువత, మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం యోగా పట్ల ప్రజల్లో పెరిగిన అవగాహనకు నిదర్శనమని, యోగా జీవిత శైలిలో భాగంగా మారితేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందనీ ప్రతి ఇంట్లో ఒకరు యోగా చేయడం మొదలుపెడితే కుటుంబం మొత్తం ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు. ఇది మందులపై ఆధారపడే జీవనశైలి కాధని సహజసిద్ధమైన జీవనబోధ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు దేవకి వాసు దేవారావు , ఉదయ్ ప్రతాప్ , ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక , ప్రైవేట్ లెక్చరర్లు, టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బోయాల వెంకట్ పాల్గొన్నారు. విద్యార్థులు, యోగా నిపుణులు, జిల్లా మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగా గురువుల ఆధ్వర్యంలో పలు ఆసనాలు, ప్రాణాయామాలను ప్రదర్శించడమేకాకుండా వాటి ఉపయోగాలను వివరించారు.

# భీమవరంలోఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన నన్నూరి నర్సిరెడ్డి

**ఎర్రుపాలెం,నవభూమి,జూన్ 21:** మండల పరిధిలోని భీమవరం గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి,తెలుగు ప్రజల ఆశాజ్యోతి,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరితారక రామారావు విగ్రహాన్ని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కన నరసింహులు, జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి శనివారం ఆవిష్కరించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దోమందల సామేలుఅధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు.బక్కని నరసింహులు ,నన్నూరి నర్సిరెడ్డి మాట్లాడుతూ వెండితెర ఇలవేల్పు,ఆంధ్రుల ఆరాధ్య దైవం,తెలుగుజాతి ఆత్మ గౌరవానికిప్రతీక అయిన నందమూరి తారకరామారావు విగ్రహం ఏర్పాటుచేసిన భీమవరం తెలుగుదేశం పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలలోనే పార్టీని అధికారులకు తీసుకొచ్చిన ఘనత అన్న నందమూరి తారక రామారావుదని అన్నారు.పేద బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పించిన ఘనత ఎన్టీఆర్ దని అన్నారు.తెలుగు జాతి కీర్తిని ప్రపంచ దేశాలకు వ్యాపింపజేసిన మహానాయ కుడుఅని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ సారధ్యంలో కూటమి ప్రభుత్వం రావటం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వాసిరెడ్డి రామ నాథం,కూరపాటి వెంకటేశ్వర్లు,కనగాల సాంబశివరావు,కాపా కృష్ణ మోహన్, చెరుకూరి రాజేశ్వరరావు,కేతినేని హరీష్,మండల పార్టీ అధ్యక్షుడు దోమందల సామేలు,గోసు రామారావు, వెంకటేశ్వర రెడ్డి,వాసిరెడ్డి శివకుమారి, ఉయ్యూరుమల్లిక,గురజాల సత్యనారా యణ,వేముల వెంకటేశ్వరరావు,కిషోర్ రెడ్డి,కోగంటి సత్యనారాయణ,మూల్పురి గోపీనాథ్,మేడ భాను ప్రతాప్,అజ్మీరా వెంకటేశ్వర్లు,పి రాజా,లాలు,శీలం నాగిరెడ్డి,దేవరకొండ మోహన్ రావు, మస్తాన్,వరికుటి రవి,కొర్లపాటి శ్రీను,జవాజి భాస్కరరావు,బండారు అప్పారావు,శీలం రామకృష్ణారెడ్డి, మరియదాసు,చాట్ల బాబు,వంకాయల పాటి జగన్, కుటుంబరావు,బోజెండ్ల నాగేశ్వరరావు,బోజెండ్ల శ్రీనివాసరావు, తదితర నాయకులు,నందమూరి అభిమానులు,తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు,పార్టీ సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

